News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :198 | ఖమ్మం | శనివారం, ఆగస్టు 30, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## తలసరి జీడీపీలో తెలంగాణ రెండో స్థానంలో..

**2024-25లో రూ.3.79 లక్షలు**

**రిజర్వు బ్యాంకు తాజా నివేదిక వెల్లడి**




తలసరి స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. ఈ మేరకు గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో రాష్ట్రాల ఆదాయ వ్యయాలు, అప్పులు, జీడీపీ వివరాలతో రిజర్వు బ్యాంకు శుక్రవారం విడుదల చేసిన తాజా నివేదికలో రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులను వివరించింది. దేశంలో తలసరి జీడీపీలో కర్ణాటక రూ.3,80,906తో అగ్రస్థానంలో ఉండగా.. తెలంగాణ రూ.3,79,751తో తర్వాతి స్థానంలో నిలిచింది. ఏపీలో ఇది రూ.2,66,240గా నమోదైంది. జాతీయ తలసరి జీడీపీ రూ.2,05,324 మాత్రమే. అన్ని రాష్ట్రాలు తీసుకున్న అప్పులన్నీ కలిపి గత మార్చి ఆఖరునాటికి రూ.93.93 లక్షల కోట్లు దాటిపోయింది.

గత ఏడాది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలన్నీ కలిపి రూ.98 లక్షల కోట్లకు పైగా వ్యయం చేశాయి. ఇందులో రూ.38 లక్షల కోట్లను అభివృద్ధేతర పనులకు ఖర్చుపెట్టడం గమనార్హం. దేశంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కలిపి ఉన్న మొత్తం ఉద్యోగుల సంఖ్య గత రెండు దశాబ్దాల్లో అంతగా పెరగడం లేదు. దేశ చరిత్రలో అత్యధికంగా 2001-02లో మొత్తం ఉద్యోగుల సంఖ్య 4.20 కోట్లకు చేరగా.. 2010-11లో అది 3.88 కోట్లకు తగ్గింది. తర్వాత మళ్లీ

వివరాలు 2లో..



# అన్ని విద్యాసంస్థల్లో ముఖ గుర్తింపు హాజరు

**బోధనా సిబ్బంది, విద్యార్థులకు తప్పనిసరి..**

**గ్రీన్ ఛానల్‌లో మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు**

**ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు ఉండాలి**

**సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం**

పాఠశాలల నుంచి వర్సిటీల వరకు రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల బోధనలో నాణ్యతా ప్రమాణాలు పెంచాలని, అందుకు అనుగుణంగా బోధనా సిబ్బందితోపాటు విద్యార్థులకు ముఖ గుర్తింపు హాజరు(ఫేషియల్ రికగ్నిజేషన్ సిస్టమ్-ఎఫ్ఆర్ఎస్) విధానాన్ని తప్పనిసరి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారుల ను ఆదేశించారు. ముఖ గుర్తింపుతో హాజరుశాతం మెరుగు పడుతుందని, వివిధ లోటుపాట్లనూ అరికట్టవచ్చని సీఎం అభిప్రాయపడ్డారు. శుక్రవారం పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యాశాఖపై.. సీఎం మూడు గంటలపాటు సమీక్ష నిర్వహించారు. విద్యారంగంపై చేస్తున్న ఖర్చును వ్యయంగా కాకుండా...పెట్టుబడిగా చూస్తున్నామని ఈ సందర్భంగా సీఎం స్పష్టంచేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలతోపాటు విద్యారంగం అభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితిలో లేకుండా చూడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇప్పటికే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న వారిలో 90 శాతానికిపైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఉన్నారని, ఈ విషయాన్ని నిర్ధారించేందుకు గత పదేళ్లలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివిన వారి వివరాలపై నివేదిక రూపొందించాలని సీఎం ఆదేశించారు.

వివరాలు 2లో..

**నాకు పార్టీలతో పని లేదు..**

## మీకోసం పనిచేస్తా



తనకు పార్టీలతో పని లేదని..మునుగోడు ప్రజల కోసం పనిచేస్తానని అన్నారు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి. చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిశారు ట్రిపుల్ ఆర్ రైతులు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. ట్రిపుల్ ఆర్ రైతుల సమస్యల కొరకు ఎంత వరకైనా వెళ్తానని చెప్పారు. ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ విషయంలో గత ప్రభుత్వం చౌటుప్పల్ రైతులకు అన్యాయం చేసిందన్నారు. దివిస్ కంపెనీతో గత ప్రభుత్వం కుమ్మక్కై అలైన్ మెంట్ మార్చి, రైతులను మోసం చేశారని ఆరోపించారు రాజగోపాల్ రెడ్డి. ట్రిపుల్ ఆర్ రైతులకు సహాయం చేస్తానన్న

వివరాలు 2లో..

## తెలంగాణలో బీజేపీ భ్రష్టు పట్టింది



- నేడు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం... రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు
- తనకు బాస్ లు ఎవరూ లేరన్న రాజాసింగ్
- స్వతంత్ర అభ్యర్థిగా అసెంబ్లీకి వెళతానని వ్యాఖ్య

తెలంగాణ శాసనసభ సమావేశాలు నేడు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను అసెంబ్లీకి స్వతంత్ర సభ్యుడిగానే హాజరవుతానని, ఇకపై తనను ఎవరూ కట్టడి చేయలేరని ఆయన స్పష్టం చేశారు.

తెలంగాణలో బీజేపీ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని రాజాసింగ్ తీవ్రంగా విమర్శించారు. పార్టీలోని కొందరు నేతల వైఖరి

వివరాలు 2లో..



## జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే

- టోక్యోలో ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రధాని మోదీ ప్రసంగం
- ప్రపంచమంతా ఇప్పుడు భారత్ వైపే చూస్తోందన్న ప్రధాని
- త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని ధీమా

భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ దేశాలు కేవలం మన వృద్ధిని గమనించడమే కాకుండా మనపై గట్టి నమ్మకంతో ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జపాన్ పర్యటనలో ఉన్న మోదీ... టోక్యోలో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రసంగించారు.
ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "ప్రస్తుతం భారతదేశంలో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, పారదర్శక విధానాలు ఉన్నాయి. ప్రపంచంలోనే

వివరాలు 2లో..

## సిగాచీ ఘటనపై నిపుణుల నివేదిక రావాల్సి ఉంది

- బాధితులకు అండగా ప్రభుత్వ శాఖలు
- హైకోర్టుకు నివేదించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి




సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌లో జరిగిన భారీ ప్రమాదంలో 46 మంది మృతి చెందడంతోపాటు 8 మంది అదృశ్యమైన ఘటనపై దర్యాప్తుచేసి, బాధ్యులను గుర్తించడానికి ఐదుగురు సభ్యులతో నిపుణుల కమిటీని నియమించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.రామకృష్ణారావు హైకోర్టుకు నివేదించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా

వివరాలు 2లో..

## కారు పార్టీకి కాళేశ్వర కష్టం.. ముందు నుయ్యి వెనుక గొయ్యి..

### అసెంబ్లీకి కేసీఆర్ డుమ్మా కొట్టే ఛాన్స్..

- కేసీఆర్ సమాధానం లేకే రాలేదని న్యాయస్థానానికి చెప్పనున్న సర్కారు
- గొడవ చేస్తే చర్చ జరగనీయకుండా అడ్డుకున్నారని కోర్టుకు చెప్పే అవకాశం
- ఇందుకు సంబంధించిన వీడియోలను కోర్టుకు అందించనున్న ప్రభుత్వం
- చర్చ జరగనిస్తే పార్టీ మనుగడకు తీవ్ర నష్టం వాటిల్లే చాన్స్
- కోర్టులో వేసిన పిటిషన్ గులాబీ పార్టీ మెడకు చుట్టుకుంటుందా.?




కేసీఆర్ మానస పుత్రి కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్ పార్టీని ఇబ్బందుల్లోకి నెట్టే అవకాశం ఉన్నట్టు కనిపిస్తోంది. కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక రేపటి నుంచి జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో కీలకంగా మారనుంది. ఈ సెషన్ కు ప్రతిపక్ష నేత కేసీఆర్ గైర్హాజరవుతారని తెలుస్తోంది. దీనిపై చర్చించాల్సిన బాధ్యతను ప్రధానంగా ఇరిగేషన్ మాజీ మినిస్టర్ హరీశ్ రావుకు అప్పగించారు. కాళే శ్వరం కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ కేసీఆర్,

వివరాలు 2లో..

## 2047 నాటికి దేశంలో 350 విమానాశ్రయాలు

**పెట్టుబడిదారులకు ఇష్టమైన గమ్యస్థానంగా భారత్**

**విశాఖ 'ఏరోస్పేస్ మాన్యుఫ్యాక్చరింగ్' సదస్సులో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు**




కీలక రంగాల్లో ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు, పోటీతత్వం, సామర్థ్యాన్ని పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన జాతీయ తయారీ మిషన్ ఉపయోగపడుతుందని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. సగటున ప్రతి 40 నుంచి 50 రోజులకు దేశంలో ఒక కొత్త విమానాశ్రయాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. 2047 నాటికి దేశంలో 350కి పైగా విమానాశ్రయాలుంటాయని పేర్కొన్నారు. కేంద్ర పౌర విమానయాన సంస్థ, భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ), సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరర్స్ (ఎస్ఐడీఎం) సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం విశాఖలో నిర్వహించిన 'ఏరోస్పేస్ మాన్యుఫ్యాక్చరింగ్' సదస్సులో ఆయన మాట్లాడారు. 'మన దగ్గర ప్రతిభావంతులు, మానవ వనరులు అందుబాటులో ఉన్నాయి. చైనాతో సమానంగా ఏటా 1.5 మిలియన్లకు పైగా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు

వివరాలు 2లో..

## రుషికొండ భవనాల వినియోగంపై ఏపీ ప్రభుత్వం దృష్టి

- భవనాలను ఎలా వినియోగించుకోవాలనే అంశంపై కసరత్తు
- అధ్యయనం చేసేందుకు ముగ్గురు మంత్రులతో కమిటీ ఏర్పాటు
- సరైన విధంగా వినియోగించే మార్గాలపై అధ్యయనం చేసి సిఫార్సులు చేయాలని సూచన



వివరాలు 2లో..

# సిగాచీ ఘటనపై నిపుణుల నివేదిక రావాల్సి ఉంది

- మొదటి పేజి తరువాయి

తీసుకోవాల్సిన చర్యలపైనా నివేదిక సమర్పించాలని కమిటీని ఆదేశించామని, కమిటీ నుంచి నివేదిక అందాల్సి ఉందని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలు చట్టప్రకారం బాధితులకు అండగా నిలబడుతున్నాయన్నారు. సిగాచీ ప్రమాద ఘటనపై సిట్‌తో దర్యాప్తు జరిపించాలని, బాధిత కుటుంబాలను ఆదుకునేలా ఆదేశాలు జారీ చేయాలంటూ హైదరాబాద్‌కు చెందిన కె.బాబూరావు హైకోర్టులో పిల్ వేశారు. దీనిపై సీఎస్ కౌంటరు దాఖలు చేశారు. కలెక్టర్, కార్మికశాఖ, విపత్తుల నిర్వహణశాఖ, పోలీసులు, పరిశ్రమల శాఖల నుంచి వచ్చిన ప్రాథమిక నివేదికలను హైకోర్టుకు సమర్పించారు.

**నివేదికలోని వివరాలిలా...**

సంఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఉన్నతస్థాయి కమిటీ ప్రాథమికంగా విచారణ జరిపింది. భద్రతా లోపాలు, నియంత్రణ చర్యలు లేకపోవడం, అత్యవసర పరిస్థితుల్లో సంసిద్ధత లేకపోవడమే ప్రమాదానికి కారణమని విశ్లేషించింది.

ప్రమాద సమాచారం అందిన వెంటనే హైడ్రా నుంచి 265 మంది, ఎన్డీఆర్ఎఫ్ నుంచి 25 మంది, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖల నుంచి 350 మంది, జిల్లా పోలీసులు 200 మంది, టీజీఎస్పీ ప్లాటూన్స్ 9 మంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

శిథిలాల నుంచి 77 నమూనాలు సేకరించి మృతదేహాల గుర్తింపు నిమిత్తం ఫోరెన్సిక్ పరీక్షలకు పంపాం.

43 మందికి మరణ ధ్రువీకరణ పత్రాలు అందించాం. మరో మూడు పెండింగ్‌లో ఉన్నాయి. అదృశ్యమైన 8 మంది మరణ ధ్రువీకరణ పత్రాల కోసం కలెక్టర్ ప్రభుత్వానికి లేఖ రాశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తక్షణ సాయం కింద బాధిత కుటుంబాలకు రూ.లక్ష చొప్పున, పరిహారంగా రూ.50 వేల చొప్పున అందజేశాం.

ముఖ్యమంత్రి, పరిశ్రమ యాజమాన్యం కలిపి మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ప్రకటించాయి. 'ఇందులో ఒక్కొక్కరికి రూ.25 లక్షలు అందజేశామని, తీవ్రంగా గాయపడినవారికి రూ.10 లక్షలు, స్వల్పంగా గాయపడినవారికి రూ.5 లక్షలు చెల్లించామని' కార్మికశాఖ నివేదిక సమర్పించింది.

సహాయక చర్యల ద్వారా 62 మందిని రక్షించినట్లు విపత్తుల నిర్వహణ విభాగం తెలిపింది.

తమకు అనుమతులిచ్చే అధికారం తప్ప తనిఖీలు, నియంత్రణ అధికారం లేదని పరిశ్రమలశాఖ వెల్లడించింది.

పోలీసులు సహాయక చర్యల్లో పాల్గొనడంతోపాటు దర్యాప్తు చురుగ్గా చేపడుతున్నట్లు హెూంశాఖ వెల్లడించింది. 192మంది సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేయడం, పొరుగున ఉన్న పరిశ్రమల నుంచి సీసీటీవీ ఫుటేజీని సేకరించినట్లు పేర్కొంది.ం

# 2047 నాటికి దేశంలో 350 విమానాశ్రయాలు

- మొదటి పేజి తరువాయి

బయటకు వస్తున్నారు. విమానయాన రంగం.. అవకాశాల గని. వాటిని తవ్వి తీయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. ప్రధాని మోదీ నేతృత్వంలో మేకిన్ ఇండియా విధానం రికార్డులు సృష్టిస్తోంది. భారత్ ఇప్పటికే ప్రపంచ పెట్టుబడిదారులకు ఇష్టమైన గమ్యస్థానంగా మారింది. తయారీ రంగంలో వార్షిక విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) 2014తో పోలిస్తే 2024-25కు 36 బిలియన్ డాలర్ల నుంచి 81 బిలియన్ డాలర్లకు చేరాయి. ప్రపంచంలోని 100 దేశాలకు రక్షణ సాంకేతికతను ఎగుమతి చేస్తున్నాం.

**విమాన పైలట్లలో 15 శాతం మహిళలే**

దేశంలోని విమాన పైలట్లలో 15 శాతం మహిళలే. ప్రపంచ సగటు (5 శాతం) కంటే ఇది అధికం. రాబోయే 10 నుంచి 15 ఏళ్లలో పెరగనున్న విమానాల దృష్ట్యా 25 వేల నుంచి 30 వేల పైలట్లు అదనంగా అవసరం. దేశంలో అంతరిక్ష రంగ వృద్ధికి ఏపీ పైలట్‌గా మారుతుందని దృఢంగా విశ్వసిస్తున్నా. విమానయాన కలలకు చంద్రబాబునాయుడు రెక్కలందించారు' అని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు.

**"వద్దు రాము.. ముందు నేనే మాట్లాడతా.."**

సదస్సులో నేతలు ప్రసంగిస్తున్న సమయంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. మంత్రి లోకేశ్ ప్రసంగించేందుకు సిద్ధమవుతున్న సమయంలో "అన్నా ముందు నేను మాట్లాడతా" అంటూ రామ్మోహన్‌నాయుడు సీట్లోంచి పైకి లేచారు. వెంటనే లోకేశ్ వారిస్తూ.... "వద్దు రాము ప్రొటోకాల్ ప్రకారం కేంద్ర మంత్రి స్థానంలో ఉన్న నువ్వు చివర్లోనే మాట్లాడాలి. ఇప్పుడు నేనే మాట్లాడతా" అంటూ ప్రసంగం ప్రారంభించారు. పదవుల్ని పక్కనపెట్టి వారి మధ్య సాగిన ఈ సరదా సంభాషణ అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ శ్రీభరత్, సీఐఐ డిప్యూటీ డైరెక్టర్ సోమా బనర్జీ, సీఐఐ జాతీయ కమిటీ ఛైర్మన్ సలీల్ గుప్తే, పౌర విమానయాన శాఖ కార్యదర్శి సమీర్‌కుమార్ సిన్హా, సీఐఐ జాతీయ కమిటీ వైస్ ఛైర్మన్ విక్రమ్‌రాయ్, సీఐఐ ఏపీ ఛైర్మన్ జి.మురళీకృష్ణ, ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ సీఈవో సాయికాంత్, ఏపీ ఏరోస్పేస్, డిఫెన్స్ సలహాదారు సతీష్‌రెడ్డి, జీఎంఆర్ ఎయిర్‌పోర్టుల సీఈవో కరణ్‌బీర్ సింగ్ పాల్గొన్నారు.

**ఏపీ నేలపై ఏరోస్పేస్ భవిష్యత్తు నిర్మాణం**
**-మంత్రి లోకేశ్**

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే ఏరోస్పేస్, రక్షణ రంగ తయారీ సంస్థలకు అనుమతులు సులభతరం చేసేందుకు విధానపరమైన మార్పులు తెచ్చామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. 'మీరు ఏపీతో ఒప్పందం చేసుకున్నాక అది మీ ప్రాజెక్టు కాదు.. దానికి పూర్తి బాధ్యత మాదే. శంషాబాద్ విమానాశ్రయ ప్రాజెక్టును చంద్రబాబు ప్రారంభించిన సమయంలో 5 వేల ఎకరాలు ఎందుకని కొందరు విమర్శించారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర జీడీపీలో 11 శాతం ఆ విమానాశ్రయం నుంచే సమకూరుతోంది. అదే దార్శనికుడి నేతృత్వంలో భోగాపురం విమానాశ్రయం రాబోతోంది. దీని ద్వారా ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయి. గ్లోబల్ ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫ్యాక్చరర్స్ (ఓఈఎం), ఎంఎస్ఎంఈ, అంకురసంస్థలు, విద్యావేత్తలు మాతో కలసి పనిచేయాలి' అని ఆహ్వానించారు.

**నిబద్ధతతో పనిచేస్తే విజయం తథ్యం**
**-సుచిత్ర ఎల్ల**

రాబోయే దశాబ్దంలో ప్రపంచ దేశాలన్నీ భారత్‌వైపు చూస్తాయని సీఐఐ వైస్ ఛైర్‌పర్సన్, భారత్ బయోటెక్ ఎండీ సుచిత్ర ఎల్ల పేర్కొన్నారు. 'ప్రపంచ, స్వదేశీ పరిశ్రమల భాగస్వామ్యంతో ప్రపంచ సరఫరా గొలుసులో భారత్ విశ్వసనీయ భాగస్వామిగా ఎదుగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. రాష్ట్రాలు ముందుండి ఎలా నడిపిస్తాయో చెప్పేందుకు ఆంధ్రప్రదేశ్‌లో తీసుకొచ్చిన ఏరోస్పేస్, డిఫెన్స్ పాలసీ 4.0 బలమైన నిదర్శనం. రాష్ట్రంలో అభివృద్ధి వేగం, అంచనాలు ఈ ప్రభుత్వంలో మలుపు తీసుకున్నాయి. ఏరోస్పేస్ రంగంలో అనేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలున్నాయి. కొవిడ్ సమయంలో దేశంలో టీకాలు ఉత్పత్తి చేయడంతోపాటు 100 దేశాలకు 10 లక్షల చొప్పున వ్యాక్సిన్లు సరఫరా చేశాం. రంగమేదైనా దృష్టి సారించి, నిబద్ధతతో పనిచేస్తే విజయం సాధించగలం' అని వివరించారు.

# అన్ని విద్యాసంస్థల్లో ముఖ గుర్తింపు హాజరు

- మొదటి పేజి తరువాయి

సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఆదేశాలు...నిర్ణయాలు ఇవీ...

విద్యాశాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వివిధ విభాగాలు చేపట్టడం సరికాదు. నిర్మాణాల నాణ్యత ప్రమాణాలు, పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనం కోసం అన్నీ ఒకే విభాగం కింద ఉండాలి. సమీకృత గురుకులాల నిర్మాణాలను పర్యవేక్షిస్తున్న తెలంగాణ విద్యా సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ(టీజీఈడబ్ల్యూఐడీసీ) నేతృత్వంలోనే ఇకపై నిర్మాణ పనులు కొనసాగాలి. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి డిప్యుటేషన్‌పై సమకూర్చాలి.

పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తయారీకోసం కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలి. కంటైనర్లపైన సౌర పలకలు ఏర్పాటుచేసి, అవసరమైన విద్యుత్తు వినియోగించుకోవచ్చు.

మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు గ్రీన్ ఛానల్‌లో జరగాలి. బిల్లుల సమర్పణ కూడా ఆన్‌లైన్‌లోనే సాగాలి. ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దు.

అమ్మ ఆదర్శ పాఠశాలల కింద బడుల్లో పారిశుద్ధ్య పనులకు సంబంధించిన బిల్లులు, 'మన ఊరు-మన బడి' బకాయిలను వెంటనే విడుదల చేయాలి.

రాష్ట్రంలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి.

ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యమివ్వాలి. అవసరమైతే కాంట్రాక్టు విధానంలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలి.

# కారు పార్టీకి కాళేశ్వర కష్టం..
# ముందు నుయ్యి వెనుక గొయ్యి..

- మొదటి పేజి తరువాయి

హరీశ్ రావు ఇటీవలే హై కోర్టును ఆశ్రయించారు. విచారణకు స్వీకరిం చిన న్యాయస్థానం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తర్వాత నివేదికను కోర్టుకు సమర్పిస్తామని ప్రభుత్వం వెల్లడించింది. దీంతో హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రేపటి నుంచి ప్రత్యేక అసెంబ్లీ సెషన్ ఏర్పాటు చేసింది, కాళేశ్వరం నివేదిక ను సభలో ప్రవే శపెట్టనుంది. తాను గజ్వేల్ ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి కేవలం రెండు సార్లు మాత్రమే కేసీఆర్ సభకు హాజరయ్యారు. ఆ రెండు కూడా బడ్జెట్ సెషన్స్ కావడం గమనార్హం. రేపటి మీటింగ్ ప్రధానంగా కాళేశ్వరం కమిటీ నివేదికపైనే జరగనున్నందున కేసీఆర్ హాజరు హాట్ టాపిక్ గా మారింది. కేసీఆర్ హాజరైతే అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం కమిషన్ నివేదికను వినిపించడంతోపాటు లోపాలను, డిజైనింగ్, ఇంజినీరింగ్ వైఫల్యాలను ఎండగట్టనుంది. దీంతో ఆయన డిఫెన్స్ లో పడిపోయే ప్రమాదం ఉందనే వాదన ప్రభుత్వం వైపు నుంచి ఉంది. గైర్హాజరయితే అవకతవకలపై సమాధానం చెప్పలేకే ముఖం చాటేశారంటూ హైకోర్టుకు ప్రభుత్వం నివేదించనుంది. ఈ పరిస్థితిని ముందుగానే ఊహించిన కేసీఆర్ అసెంబ్లీకి హాజరయ్యే అవకాశాలు కనుచూపు మేరలో కూడా కనిపించడం లేదు. కాళేశ్వరం నివేదికపై అసెంబ్లీలో చర్చ జరుగుతుండగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గొడవ చేస్తే చర్చ జరగనీయకుండా అడ్డుపడ్డారని తెలుపుతూ హైకోర్టుకు సర్కారు నివేదించే అవకాశం ఉంది. దీంతో పాటు ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ కింద వీడియోలను కూడా న్యాయస్థానానికి అందించనుంది.

**అన్ని వేళ్లు కేసీఆర్ వైపే**

కాళేశ్వరంపై ఘోష్ కమిషన్ 600 పేజీల నివేదికను సమర్పించింది. ఇందులో 60 పేజీలకు బ్రీఫ్ చేసి మరో నివేదికను కూడా అధికారులతో కూడిన కమిటీ సిద్ధం చేసినట్టు సమాచారం. ప్రధానంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి డిజైనింగ్, ఇంజినీరింగ్, నిర్మాణ లోపాలున్నాయని నివేదికలో పే ర్కొన్నట్టు సమాచారం. తానే డిజైన్ చేసి నట్టు ముఖ్యమంత్రి హెూదాలో ఉన్నప్పుడు పదే పదే చెప్పిన కేసీఆర్.. కమిషన్ ముందు మాత్రం తప్పును ఇంజినీర్ల మీదకు నెట్టేశా రు. దీంతో కథ మొత్తం మారిపోయింది. అటు ఇంజినీర్లు మాత్రం అంతా కేసీఆర్ చెప్పినట్టే చేశామని అఫిడవిట్లు ఇవ్వడంతో పాటు కమిషన్ కు వాంగ్మూలాలు కూడా ఇచ్చారు. ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ నివేదికలు, నిర్మాణ సంస్థలు, ఇంజినీర్లను విచారించి కమిషన్ ఈ నివేదికను సిద్ధం చేసింది. ఈ క్రమంలో అన్ని వేళ్లూ కేసీఆర్ వైపే చూపి స్తున్నాయి. వీటికి సమాధానం చెప్పుకోనేం దుకైనా కేసీఆర్ సభకు హాజరు కావాల్సి ఉంది. అయితే ఆయన వచ్చి కమిషన్ రిపోర్టును విభేదించాలి. డిజైనింగ్ ను. ఇంజినీరింగ్ ను, నిర్మాణ నాణ్యతను సమర్థించుకోవాల్సి ఉంటుంది. ఈ తరుణంలో కాళేశ్వరం కమిషన్ నివేదిక లోపాలను ఎత్తి చూపాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు కర్త, కర్మ, క్రియ అయిన కేసీఆర్ అసెంబ్లీకి హాజరయ్యే అవకాశాలు దాదాపుగా లేవనే చెప్పాలి. అందుకే ఆ బాధ్యతను హరీశ్ కు అప్పగించారు. దీంతో అసెంబ్లీ వేదికగా ఏం జరగబోతోంది..? బీఆర్ఎస్ ఎలా ఎదుర్కోబోతోందనేది హాట్ టాపిక్ గా మారింది.

### నాకు పార్టీలతో పని లేదు..
# మీకోసం పనిచేస్తా

- మొదటి పేజి తరువాయి

రాజగోపాల్ రెడ్డి.. భూమి కోల్పోతున్న రైతులకు మంచి రేటు ఇపించే ప్రయత్నిస్తానని చెప్పారు. మరోసారి ట్రిపుల్ అలైన్ మెంట్ గురించి అధికారులుతో చర్చిస్తానని తెలిపారు. రేపు అసెంబ్లీలో ముఖ్యమంతితో మాట్లాడి ట్రిపుల్ ఆర్ రైతుల సమస్యను తెలియజేస్తానని చెప్పారు. తాను మునుగొడు ప్రజల అందరికీ ఎమ్మెల్యేనని.. తనతో కాకుంటే ఇంకెవరితోనూ ఈ పని కాదన్నారు. తనకు పార్టీలతో పని లేదని.. ప్రభుత్వంతో మాట్లాడి మీ సమస్య తీర్చేందుకు ప్రయత్నం చేస్తానని రాజగోపాల్ రెడ్డి అన్నారు.

## జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే

- మొదటి పేజి తరువాయి

అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ మనదే" అని స్పష్టం చేశారు. దేశంలో పెట్టుబడులు కేవలం పెరగడమే కాకుండా, అవి రెట్టింపు అవుతున్నాయని ఆయన వివరించారు. భారత్, జపాన్ మధ్య భాగస్వామ్యం కేవలం వ్యూహాత్మకమే కాదని, అదొక స్మార్ట్ బంధమని ప్రధాని అభివర్ణించారు. ఈ రెండు దేశాల కలయిక ఆసియా శతాబ్దంలో స్థిరత్వం, వృద్ధి, శ్రేయస్సును నిర్దేశిస్తుందని ఆయన అన్నారు.సాంకేతిక రంగంలో భారత్, జపాన్ కలిసి పనిచేసే అవకాశాలపై మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఏఐ, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్, అంతరిక్ష రంగాల్లో భారత్ ఎంతో ధైర్యమైన, ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు చేపట్టింది. జపాన్ సాంకేతికత, భారత ప్రతిభావంతుల మేధస్సు కలిస్తే ఈ శతాబ్దపు సాంకేతిక విప్లవానికి నాయకత్వం వహించవచ్చు" అని మోదీ తెలిపారు. ఈ రెండు దేశాల ఉమ్మడి ప్రయోజనాలు ఉమ్మడి శ్రేయస్సుగా మారాయని, జపాన్ వ్యాపారాలకు భారత్ ఒక మంచి వేదిక అని ఆయన పేర్కొన్నారు.

### రుషికొండ భవనాల వినియోగంపై
# ఏపీ ప్రభుత్వం దృష్టి

రుషికొండలో గత ప్రభుత్వం నిర్మించిన భవనాలను ఏ విధంగా వినియోగించాలనే అంశంపై ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. భవనాల వినియోగంపై సమగ్ర అధ్యయనం చేసేందుకు ముగ్గురు మంత్రులతో కూడిన కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేశారు.పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న భవనాలను సముచితంగా వినియోగించే మార్గాలను అన్వేషించి, తగిన సిఫార్సులు ప్రభుత్వానికి అందజేయాలని కమిటీకి సూచించారు.

# తెలంగాణలో బీజేపీ భ్రష్టు పట్టింది

- మొదటి పేజి తరువాయి

వల్లే ఈ దుస్థితి దాపురించిందని, వారి వల్ల పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆరోపించారు. "ఇప్పుడు నాకు ఎవరూ బాస్‌లు లేరు. నన్ను ఎవరూ అదుపు చేయలేరు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై స్వేచ్ఛగా మాట్లాడే అవకాశం దొరికింది" అని రాజాసింగ్ అన్నారు.తానుగా మళ్లీ బీజేపీలో చేరే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. కేవలం పార్టీ జాతీయ నాయకత్వం నుంచి పిలుపు వస్తేనే తిరిగి చేరికపై ఆలోచిస్తానని చెప్పారు. రాజాసింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు అసెంబ్లీ సమావేశాల ముందు బీజేపీలో కలకలం రేపాయి.

### తలసరి జీడీపీలో తెలంగాణ
# రెండో స్థానంలో..

- మొదటి పేజి తరువాయి

పెరుగుతూ 2014-15లో 4.82 కోట్లకు చేరగా 2022-23 ఆఖరుకు 4.57 కోట్లకు తగ్గింది. రిటైర్‌మెంట్లు, ప్రైవేటు రంగాల్లో కోతలతో మొత్తమ్మీద ఉద్యోగుల సంఖ్య తగ్గుతున్నట్లు నివేదిక గణాంకాలు వివరిస్తున్నాయి.

మొత్తం రుణాల్లో.. మార్కెట్ల నుంచి రాష్ట్ర ప్రభుత్వాలు నేరుగా సేకరించింది రూ.63.40 లక్షల కోట్లు కాగా మిగతా మొత్తం వివిధ రకాల సంస్థల నుంచి తీసుకున్నదిగా రిజర్వుబ్యాంకు వివరించింది.

మార్కెట్ల నుంచి కొత్త రుణాలకు సంబంధించి రాష్ట్రాలు రెండు దశాబ్దాల క్రితంతో పోలిస్తే ఇప్పుడు భారీగా సేకరిస్తున్నాయి. ఏటా ఇలా తీసుకునే రుణాల మొత్తం గత ఏడేళ్ల వ్యవధిలో రెట్టింపుస్థాయికి చేరాయి. ఉదాహరణకు 2018-19లో అన్ని రాష్ట్రాలు కలిపి రూ.3.48 లక్షల కోట్లను మార్కెట్ల నుంచి నేరుగా సేకరిస్తే 2024-25లో ఏకంగా అంతకన్నా రెట్టింపుస్థాయిలో రూ.7.53 లక్షల కోట్లు తీసుకున్నాయి.

అప్పులు భారీగా తీసుకుంటున్నందునే వాటిపై వడ్డీ, అసలు కిస్తీలు కట్టలేక రాష్ట్రాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటున్నాయి. సరిగ్గా 30 ఏళ్ల క్రితం అంటే 1995-96లో మొత్తం అప్పులు కేవలం రూ.2.49 లక్షల కోట్లు. ఆ తర్వాత క్రమంగా పెరుగుతూ ఇప్పుడు రూ.93 లక్షల కోట్లను దాటిపోవడం గమనార్హం.

గత ఏడాది కేంద్రం మొత్తం రూ.48.20 లక్షల కోట్లను ఖర్చుచేస్తే ఇందులో సగానికి సగం (50 శాతం) అభివృద్ధేతర పనులకు మళ్లించింది. రాష్ట్ర ప్రభుత్వాలు రూ.62.84 లక్షల కోట్లను వెచ్చిస్తే ఇందులో రూ.16.90 లక్షల కోట్లు (26.89%) అభివృద్ధేతర పనులకు వెచ్చించినట్లు నివేదిక వివరించింది.

# పాఠశాలలో స్వచ్ఛ వాతావరణం లో విద్యార్థుల సర్వతో అభివృద్ధికి తోడ్పడేలా ఉండాలి .

### ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ .



**సికె న్యూస్ ఆగస్టు 29 శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇన్చార్జి ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో "స్వచ్ఛ ఈవం హరిత విద్యాలయ రేటింగ్ ,స్వచ్ఛ విద్యాలయం "అను అంశాల ఒకరోజు శిక్షణ శిబిరం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో స్వచ్ఛ ఇవం విద్యాలయ ప్రోగ్రాం కోఆర్డినేటర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉనికిచెర్ల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ హరిత విద్యాలయ రేటింగ్ ద్వారా పాఠశాలల్లో స్వచ్ఛత, ఆరోగ్యమైన పరిసరాలు నిర్వహణలో ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులను భాగస్వాములను చేసి పాఠశాల స్థాయిలోనే వారిలో పర్యావరణ స్పృహ కలిగిస్తూ, సుస్థిర పర్యావరణం కోసం సమిష్టి భాగస్వామ్యంతో ముందుకెళ్లాలని అన్నారు .శిక్షణ కార్యక్రమంలో భాగంగా శ్యామ్ సుందర్ రెడ్డి హరిత విద్యాలయ రేటింగ్ లో భాగంగా స్వచ్ఛనీరు పారిశుధ్యం ,హరిత హరిత వనాల ఏర్పాటు ,నిర్వహణ పునరుద్ధరింపవల్సిన శక్తి వనరుల అవసరం గూర్చి వివరించారు .ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంప్రదాయ మందు కోసం నైజీరియన్లు



**పలమనేరు ఆగస్టు 29 సీకే న్యూస్:** పక్షవాతం.ఈ పేరు వినని వారు ఉండరు. పక్షము అంటే 15 అని, అర్థము వాతము అంటే శరీరంలో కొన్ని భాగాలు సమతుల్యత లోపించడం.అంటే, శరీరంలోని ఏ భాగంలోనైనా 15% రక్త ప్రసరణ సమతుల్యత లేక పనిచేయకపోవడం.

పలమనేరు మండలం.విరుపాక్షిపురం మోహన్ రావు అంటే, నార్త్ ఇండియాలో గాని, సౌత్ ఇండియాలో గాని తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు.

మోహన్ రావు తండ్రి రానోజీరావు, తల్లి కౌసల్య బాయ్.స్వస్థలం, మహారాష్ట్ర.పలమనేరుకు వచ్చి దరిదాపు 50 సంవత్సరాలు కావస్తోంది.సాంప్రదాయ వైద్యంగా, వంశపారంపర్యంగా వస్తున్న వైద్య విద్యను, పక్షవాతానికి మందును అందిస్తూ....ఎంతోమంది వాతానికి గురైన వారిని బాగు చేసిన సంప్రదాయ వైద్యుడు మోహన్ రావు.

ఈరోజు మన దేశంలోనే కాక, విదేశాలలో కూడా ఆయన పేరు, ఆయన మందు గురించి తెలుసుకొని, నైజీరియన్లు ఇక్కడకు వచ్చి, మందును తీసుకోవడం ఆయన ఇచ్చే మందుకున్న గొప్పతనాన్ని తెలియజేస్తుంది.

ఆధునిక కాలంలో ఆహారపు అలవాట్లు, పొల్యూషన్ పక్షవాతానికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు.

ఏది ఏమైనా, ఒక భయంకర జబ్బుకు, జబ్బు వస్తే వేరే వారి మీద ఆధారపడి బతకాల్సినంత జబ్బుకు, మందు ఇచ్చి బాగు చేయడం 'వైద్యో నారాయణ హరి' కాక మరేమవుతుంది.సర్వేజనా సుఖినోభవంతు

## బారి వర్షంతో ప్రభుత్వ పాఠశాలకు నీళ్లు



**ఆగస్టు 29 (సీ కే న్యూస్) చేగుంట :** గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న భారీ అతి భారీ వర్షాల కారణంగా మెదక్ జిల్లా లో కురుస్తున్న వర్షాలతో చేగుంట మండలం కరీంనగర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలోనికి, భారీగా చేరిన వర్షపు నీరు ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలకు సెలవు ఇవ్వడంతో ఊపిరి పీల్చుకునము ప్రభుత్వ అధికారులు మరియు గ్రామ ప్రజలు కాంపౌండ్ వాళ్లలో నీరు నిలవకుండా ఉండేలా చూడాలని, హెచ్ఎం హెచ్ఎం కృపాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, జగన్ లాల్, పెంటగౌడ్, కోరారు,



**ఆగస్టు 29 సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్** చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని షీటీం ఏఎస్ఐ తులసి రామ్, ఉమేన్ కానిస్టేబుల్ చాంగు బాయి అన్నారు. సంగారెడ్డి ఎస్పీ పంకజ్ పరితోష్ ఆదేశానుసారం నారాయణఖేడ్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి, నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణఖేడ్ లో బసవేశ్వర చౌక్ లో షీటీం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. మహిళలను వేధిస్తే ఫోక్సో చట్టం కింద కేసులు నమోదు అవుతాయని పేర్కొన్నారు. ఎవరైనా వేధిస్తే పోలీసులకు సంప్రదించాలని చెప్పారు. తప్పులు చేస్తే ఎలాంటి కేసులు నమోదు అవుతాయో తెలుసుకుని ముందుకు సాగాలని చెప్పారు. ప్రతి ఒక్కరు సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, డయల్ 100 లను వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ లో అనిల్ ఆదిత్య పాల్గొన్నారు.

## ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టిక ఆహార కిట్లు పంపిణీ



**సికే న్యూస్ ఆగస్టు 29 శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**

స్థానిక ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి క్షయ వ్యాధి అనేది మైకో బాక్టీరియం ట్యూబర్ కులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల కలిగే ఒక అంటూ వ్యాధి. ఇది సాధారణంగా ఊపిరితిత్తులను ప్రభావం చేసినప్పటికీ, శరీరం ఏ భాగానికైనా వ్యాపించవచ్చు. సోకిన వ్యక్తి దగ్గినప్పుడు , తుమ్మినప్పుడు గాలి తుంపర్ల తో ఈ వ్యాధి వ్యాపిస్తుంది. లక్షణాలు రెండు వారాల కంటే ఎక్కువ కాలం ఉంటే, అంటే దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, రక్తంతో కూడిన దగ్గు, రాత్రిపూట చెమటలు పట్టడం వంటివి ఉంటే వెంటనే వైద్యుడుని సంప్రదించాలి. ఈ క్షయ వ్యాధికి న్యూట్రిషన్ కిట్లు హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ అల్లం అప్పయ్య జిల్లా క్షయ నివారణ అధికారిని డాక్టర్ హిమబిందు చొరవతో జిల్లాలోని కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాల సహకారంతో జిల్లాలోని క్షయ వ్యాధిగ్రస్తులకు పోషక ఆహార కిట్లు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న క్షయ వ్యాధిగ్రస్తులకు కూడా పోషక ఆహార కిట్లు శుక్రవారం రోజున అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎం సి హెచ్ అధికారిని డాక్టర్ మంజుల గారు ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ బి అరుణ, డాక్టర్ జి శ్వేత, సూపర్వైజర్లు రామ్మోహన్ రావు, ప్రసన్న కుమారి, సునీత, సీనియర్ అసిస్టెంట్ రాధిక, హెల్త్ అసిస్టెంట్ లు కాజా అజీముద్దీన్, విద్యాపతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**ఆగస్టు 29 సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్**

నారాయణఖేడ్ మున్సిపాలిటీ వార్డుల్లో పర్యటించిన ఎంఐఎం అధ్యక్షుడు మోహిద్ పటేల్ .



నారాయణఖేడ్ : పట్టణంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ఎంఐఎం అధ్యక్షుడు, న్యాయవాది మోహిద్ పటేల్ గురువారం పలు మున్సిపాలిటీ వార్డులను సందర్శించారు. వార్డ్ 12, 13తో పాటు వెంకటేశ్వర థియేటర్ పరిసరాలు, కాశీ విశ్వనాథ దేవాలయం, బడి మస్జిద్, ఖురేషీ మస్జిద్, ముత్యాల పోచమ్మ దేవాలయం తదితర కాలనీలలో ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. వర్షాల ప్రభావంతో దెబ్బతిన్న రహదారులను పరిశీలించి, వాటి మరమ్మతులు తక్షణమే చేపట్టాలని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్, మున్సిపాలిటీ కమిషనర్లను డిమాండ్ చేశారు. ప్రజలతో మాట్లాడుతూ, ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండి, వారి సమస్యల పరిష్కారానికి ఎంఐఎం పార్టీ కృషి చేస్తుంది అని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట ఎంఐఎం నాయకులు మజ్హార్, చంద్ పాషా, సల్మాన్ పటేల్, అయ్యూబ్, అహద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## మాతృభాషలు కాపాడితే మన సంస్కృతిని కాపాడినట్టే.



**సీకే న్యూస్ ఆగస్టు 29 శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మాతృభాషా దినోత్సవాన్ని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన మాతృభాషా సదస్సులో, తెలుగు ఉపాధ్యాయురాలు రాజమ్మ మాట్లాడుతూ, మాతృభాష మన ఆలోచనలకు, భావోద్వేగాలకు, సంస్కృతికి ,ప్రతిబింబం. పిల్లలకు మాతృభాషలోనే విద్య ,విజ్ఞానం సాహిత్యం, కలలు సులభంగా అర్థమవుతాయి .మాతృభాషలో నేర్చుకున్న విజ్ఞానం ,లోతైనదిగా నిలకడగా ,ఉంటుంది. మన మాతృభాష రక్షణ అభివృద్ధి మనందరి బాధ్యత .మన తెలుగు భాషను మనము కాపాడితే మన సంస్కృతిని కాపాడినట్టే అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మతసౌహార్దానికి ప్రతీకగా నిలిచిన మొహమ్మద్ ( హజ్జీ).



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 29,** భద్రాచలంలో మరోసారి మతసౌహార్దానికి నిదర్శనంగా నిలిచింది. గోదావరి తీరంలోని ఈ పట్టణం ఎప్పటి నుంచో భక్తి, మానవత్వానికి చిరునామాగా ఉంది. తాజాగా పట్టణానికి చెందిన మొహమ్మద్ ఆసాద్ హజ్జీ భద్రాద్రి మహారాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపానికి వచ్చి వినాయక స్వామి దర్శనం చేశారు. ఆయన పూజా కార్యక్రమాలలో పాల్గొని రూ.5,116 గణేష్ చందా అందించడం ద్వారా ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆసాద్ హజ్జీ ఈ చర్యతో హిందూ, ముస్లిం సోదరభావానికి ఒక కొత్త దిశ చూపించారు. మతాల మధ్య విభజనల కంటే మానవత్వమే గొప్ప మతమని గుర్తుచేశారు. ఈ సందర్భంగా మండపం హిందూ ముస్లిం భాయ్‌భాయ్ నినాదాలతో మార్మోగింది. భద్రాద్రి మహారాజ్ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించి సన్మానించారు. మతపరమైన సంప్రదాయాలను గౌరవించడం, ఇతరుల పండుగల లో భాగస్వామ్యం కావడం సమాజంలో స్నేహపూర్వక వాతావరణం ఏర్పరుస్తుందని ఈ సంఘటన మరోసారి స్పష్టం చేసింది. భద్రాచలంలో జరిగిన ఈ సంఘటన ఒక పట్టణానికి మాత్రమే కాకుండా దేశమంతటికీ ఆదర్శం కావాలని. ఐకమత్యమే భారతీయ సంస్కృతి అని ఆచరణలో చూపించిన సంఘటనగా పలువురు ప్రముఖులు తెలియజేశారు.

## జన్నారం: భారీ వర్షాలు.. మరమ్మతులకు నిధులు కోరిన బీజేపీ



**మంచిర్యాల జిల్లా ఆగస్టు 29 ( సీ కే న్యూస్)** భారీ వర్షాల కారణంగా జన్నారం మండలంలో దెబ్బతిన్న రోడ్లు, వంతెనల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని ఆదిలాబాద్ ఎంపీ జి.నగేష్ కు బీజేపీ ఎస్టీ సెల్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బద్రి నాయక్ వినతి పత్రం సమర్పించారు. శుక్రవారం ఆదిలాబాద్ లో ఎంపీని కలిసి ఈ విజ్ఞప్తి చేశారు. మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల రోడ్లు, వంతెనలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, వాటి పునరుద్ధరణకు తక్షణమే నిధులు కేటాయించాలని ఆయన కోరారు.

## శాంతియుత సమాజ నిర్మాణంలో క్రీడలు ప్రముఖ పాత్ర పోషిస్తాయి.





ధర్మ ప్రకాష్

**సి.కె న్యూస్ ఆగస్టు 29 శుక్రవారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ లో 29 సెప్టెంబర్ ధ్యాన్చంద్ పుట్టినరోజు పురస్కరించుకొని ,ప్రతి ఏటా నిర్వహించే జాతీయ క్రీడల దినోత్సవాన్ని ఉత్సాహభరిత వాతావరణం లో నిర్వహించారు. హాకీ విజార్డ్ మేజర్ ధ్యాన్చంద్ చిత్రపటానికి ఉపాధ్యాయులు , విద్యార్థులు నివాళులు అర్పించారు . శాంతియుత సమాజాన్ని ప్రోత్సహించేందుకు క్రీడలు అను ప్రధాన అంశంగా, క్రీడా సదస్సు నిర్వహించారు .ఈ సదస్సుకు ప్రధాన వక్తగా హాజరైన పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ, విద్యార్థులు, సమాజాలలో క్రీడలు, ఐక్యత, క్రమశిక్షణ, స్నేహం సామరస్యాన్ని పెంపొందించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయని అన్నారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు ప్రసన్న సమన్వయకర్తగా ,సరదా ఆటలు పోటీలు నిర్వహించడంతోపాటు, అంతర్జాతీయ ,జాతీయ ,రాష్ట్రీయ క్రీడాంశాల క్విజ్ లో విద్యార్థులు అత్యంత ఉత్సాహభరితంగా పాల్గొన్నారు .విజేతలైన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత ,సురేష్, పద్మజ, రాజమ్మ ,సుధీర్ రెడ్డి ,రమ్యశ్రీ పాల్గొన్నారు.


# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం...

- మహిళా సాధికారత పై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

**పెబ్బేరు ఆగస్టు29 (సి కె న్యూస్)**తెలంగాణ రాష్ట్రంలో అప్పుడు,ఇప్పుడు ఎప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం పెబ్బేరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు.కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ లబ్ధిదారులకు పెబ్బేరు,శ్రీరంగాపూర్ మండలాలకు 57 మందికి సంబంధించి 38 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను వారికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో సర్వతో ముఖాభివృద్ధి సాధించాలని ఆర్టీసీ బస్సుల కొనుగోళ్లలో మహిళల భాగస్వామ్యం, విద్యార్థులకు పాఠశాల దుస్తుల తయారీ,వడ్డీ లేని రుణాలు,మహిళల భాగస్వామ్యంతోనే డీజిల్ బంకులు,రైస్ మిల్లులు లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ% సబ్బండ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు.మహిళలకు 2500 భృతి, పింఛన్లు, అమలు చేసేది ఉందన్నారు.గత పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ చేసిన మితిమీరిన అప్పులకు వడ్డీలు కడుతూనే ఇన్ని పథకాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.దాంతో మిగిలిన పథకాల అమలుకు కొంత లేట్ అవుతుంది అయినా త్వరలోనే అమలు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.మరో వారం రోజుల్లో పాఠశాలలకు, వసతి గృహాలకు సంబంధించిన నూతన భవనాల నిర్మాణాలకు కావలసిన అనుమతులు జారీ అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు.నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే తెలిపారు.ఇసుక కావలసిన లబ్ధిదారులు అధికారులకు ముందస్తు సమాచారం అందించి సమకూర్చుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గౌని ప్రమోదినిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ కోదండరామిరెడ్డి,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు, పెబ్బేరు మండల తాసిల్దార్ మురళి గౌడ్,శ్రీరంగాపురం తాసిల్దార్ రాజు,ఎంపీడీవో రోజా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం రంజిత్ కుమార్ యుగంధర్ రెడ్డి,దయాకర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య,మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, సురేందర్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,నరసింహనాయుడు,బీరం రాజశేఖర్ రెడ్డి,మరియు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు







## జన్నారం మండల బీసీ సంఘం ప్రధాన కార్యదర్శిగా

- సంద గోపాల్ నియామకం
- బీసీ కులాల ఉద్యమ




**మంచిర్యాల జిల్లా ఆగస్టు 29 ( సీ కే న్యూస్)**పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున మంచిర్యాల జిల్లా జన్నారం మండలం బీసీ సంఘం ప్రధాన కార్యదర్శిగా సంద గోపాల్ గారిని నియమించడం జరిగింది. ఇకనుండి బిసి సమస్యల పరిష్కారానికై బీ సీ రిజర్వేషన్ల సాధనకై సంద గోపాల్ గారు కృషి చేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీసీ సంఘం కన్వీనర్ గా కోడూరు చంద్రయ్య గారు కోరినారు.

## యూత్ ఫర్ హ్యూమానిటీ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం.



**ఆగస్టు 29 సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్** మనూర్ మండలంలోని రాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో యూత్ ఫర్ హ్యూమానిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటపోటీలను నిర్వహించారు. అనంతరం జరిగిన బహుమతుల ప్రధానోత్సవంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ " మేజర్ ధ్యాన్ చంద్ గారి జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం జరుకుంటామని తెలిపారు. దేశానికి వారు చేసిన సేవలను మరియు సాధించిన కీర్తిని గురించి వివరించారు.ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన యూత్ ఫర్ హ్యూమానిటీ వారికి ధన్యవాదాలు" తెలిపారు.

అనంతరం యూత్ ఫర్ హ్యూమానిటీ సభ్యులు మాట్లాడుతూ " జాతీయ క్రీడా దినోత్సవం ప్రాముఖ్యత తెలుపుతూ, విద్యార్థులకు ఆటలు శారీరకంగా మరియు మానసికంగా దృఢంగా చేస్తాయని మరీ ముఖ్యంగా ఈ రోజు యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయాలి అనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇక ముందు కూడా మా యూత్ తరుపున కార్యక్రమాలు నిర్వహిస్తామని" తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పండరి, రాజు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బండి శ్రీనివాస్, యూత్ ఫర్ హ్యూమానిటీ సభ్యులు హాశం, అమీర్, సలీమ్, అసద్, రెహ్మాన్, ఇర్ఫాన్, ఫర్హాన్, ఆదిల్, కైఫ్, జాకీర్, జహంగీర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగు విభాగం ఆధ్వర్యంలో ' గిడుగు రామమూర్తి జయంతి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి,( సాయి కౌశిక్)ఆగస్టు 29,**

భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల! తెలుగు విభాగం ఆధ్వర్యంలో ' గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించి తెలుగువ్యవహారిక భాషాదినోత్సవమును ఘనంగా నిర్వహించినారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ జాన్ మిల్టన్ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి సేవలను కొనియాడారు. వ్యవహారిక భాషా పరిపుష్టికై గిడుగు చేసిన కృషిని వివరించారు. అక్షత వహించిన తెలుగు విభాగాధిపతి డా౹౹ కపిల భౌరతి మాట్లాడుతూ సవర భాషకోసం, వాటి చేసిన అవిశ్రాంత పోకాటం గూర్చి వివరించారు. కళాశాల వైస్ అన్సిసావ్ కవీల మాట్లాడుతూ తెలుగు భాషా గొప్పతనం ఔన్నవ్యల గురించి విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమములు విద్యార్థులు గిడుగు చేసిన భాషా సేవ గుచ్చి ప్రసంగించారు. ఈ కార్యక్రమములు కళాశాల అకడమిక్ కో- ఆర్డినేటర్ హేమజ తెలుగు దధ్యాసకులు రాంబాబు. డా౹ సుబ్బరాజు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమం ని విజయవంతం చేశారు.

## జాతీయ రహదారి 163 పై గల టేకులగూడెం వంతెన మూసివేతలి

ఏటూరునాగారం ఏ ఎస్ పి శ్రీ శివం ఉపాధ్యాయ ఐపిఎస్.



**సి కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి: షేక్ రహీమ్**

తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏటూరునాగారం పోలీస్ సబ్ డివిజన్ గోదావరి నది పరివాహక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లిఏటూరునాగారం లిఏ ఎస్పీ శ్రీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ హెచ్చరించారు.

ఈ సందర్భంగా ఏటూరునాగారం ఏ ఎస్ పి గారు మాట్లాడుతూ మీడియా తో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎగువ భాగం నుండి గోదావరి నదికి వరద ఉధృతి పెరిగినందున తెలంగాణ మరియు చత్తీస్ ఘడ్ రాష్ట్రాలను అనుసంధానించే జాతీయ రహదారి 163 పై పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని టేకులగూడెం శివారులో గల లిరేగుమాగు వాగు పొంగి టేకులగూడెం వంతెన మీదుగా వరద నీరు ప్రవహిస్తున్నందున, వరద ఉధృతి తగ్గేవరకు ఇట్టి వంతనపై ప్రయాణాలను నిషేధిస్తున్నామని, వంతెన ముఖ ద్వారం వద్ద బారికేడ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. కావునా సరిహద్దు గ్రామాల ప్రజలు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే పోలీసు వారి సహాయం తీసుకోవాలని సూచించారు. ఇరు రాష్ట్రాల ప్రజలు ఒకవేళ ప్రయాణం చేయాల్సి వస్తే భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం మీదుగా ప్రయాణం చేయాలని సూచించారు.

## ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి.




జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగస్టు 29,**రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల దృశ్య ముసాయిదా ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి కలెక్టర్ ఓటరు జాబితా తయారీ, ప్రచురణ, పోలింగ్ స్టేషన్ల వద్ద జాబితా ప్రచురణ తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు.

సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీల్లో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 471 పంచాయతీలలో మొత్తం 6,69,024 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 3,25,033, మహిళలు 3,43,967 మంది కాగా 24 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. 4168 వార్డులకు గాను 4242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈనెల 30వ తేదీ వరకు మండల స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఆగస్టు 30 సాయంత్రం లోపు ఓటర్ల జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా మండల కార్యాలయాల్లో తెలియజేయాలని ఆయన తెలిపారు. అభ్యంతరాల సవరణ అనంతరం సెప్టెంబర్ రెండున తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇది ఓటర్ల జాబితా వార్డుల ప్రకారం ప్రదర్శించ బడతాయని ఆయన తెలిపారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలింగ్ కేంద్రాలలో కల్పించవలసిన మౌలిక వసతులు లేదా సమస్యల పరిష్కారాలను తమ దృష్టికి తేవడం ద్వారా అన్ని సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్, బాల ప్రసాద్, భారతీయ రాష్ట్ర సమితి రేగా కాంతారావు, సిపిఐ ఎస్ శ్రీనివాస్, సిపిఎం ఏ సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ నరేందర్, నోములబాలు, ఆమ్ ఆద్మీ పార్టీ ఏ రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## తల్లితండ్రుల త్యాగాలు వృధా కాకుండా విద్యనభ్యసించాలి.

- కష్టపడి చదివితే ఉన్నత స్థానాలు సాధ్యమే..
- డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఓరియంటేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 29,**తల్లిదండ్రుల త్యాగాలు వృధా కాకుండా విద్యార్థులు చదువును అభ్యసించి,ఉన్నత స్థాయికి చేరాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన ఇంజనీరింగ్ మరియు బిఎస్సి మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ వి రామచంద్ర, జియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ మల్లికార్జున రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత విద్య కోసం ఇంటి నుండి దూరంగా పంపే సమయంలో అనేక అపోహలు కలిగి ఉంటారని, ఎలాంటి అపోహలు ఉంచకుండా విద్యార్థులను స్వేచ్ఛనిచ్చి చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత స్థానాలు మంచి పేరు సంపాదించగలరని ఆయన సూచించారు. ప్రతి సంవత్సరం ఇంజనీరింగ్ డే ను అందరం ఘనంగా నిర్వహిస్తామని మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పిస్తామన్నారు. కానీ ఆయన ఏ కళాశాల నుండి విద్యనభ్యసించారు, వారి యొక్క గురువులు గురించి ఎవరికీ తెలియదని ఆయన తెలిపారు. 1861 లో కర్ణాటకలో జన్మించి ఇంజనీరింగ్ లో ప్రతిభ కనబరిచి దేశానికై గర్వకారణ మైన అనేక ప్రాజెక్టులను రూపొందించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆధునిక సదుపాయాలు లేనప్పటికీ ఆయన కృషి, నిబద్ధతే నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ తాను విద్యనభ్యసించేటప్పుడు




ఎటువంటి సదుపాయాలు లేవని కిలోమీటర్ల దూరం నడిచి విద్యనభ్యసించే వాళ్ళమని కానీ మంచి ఉపాధ్యాయులు, ల్యాబ్ సౌకర్యాలు ఉండటం వల్ల నైపుణ్యం సాధించి ఈ స్థాయికి చేరుకోగలిగామని ఆయన అనుభవాలు విద్యార్థులతో పంచుకున్నారు.

విద్యార్థులు పుస్తకాలతో పాటు ప్రత్యక్ష అనుభవాల ద్వారా నైపుణ్యాన్ని సాధించాలని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఆయన తాను విద్యార్థి దశలో అనుభవాలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా యూనివర్సిటీలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక వసతి గృహాలు, ల్యాబ్లు ఆడిటోరియం మరియు క్రీడా మైదానం వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ మన జిల్లాలో స్థాపించడానికి గల కారణం జిల్లాలో కోల్ మైన్స్, హెవీ వాటర్ ప్లాంట్, వేడి నీటి గుంతలు వంటి జియోలాజికల్ వైవిధ్యం ఉండటం వలన ఈ యూనివర్సిటీ ఇక్కడ స్థాపించడం జరిగిందని దీని ద్వారా విద్యార్థులు జియాలజీలో ప్రత్యక్షంగా అధ్యయనం చేయడం ద్వారా నైపుణ్యం సాధించవచ్చు అని తెలిపారు. విద్యను అభ్యసించిన అనంతరం దేశ విదేశాల్లో విస్తృతంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాము, కళాశాల ప్రొఫెసర్లు, సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా, తెలుగు భాషా దినోత్సవం



**పెబ్బేరు ఆగస్టు29 (సి కే న్యూస్)**పెబ్బేరు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో జాతీయ క్రీడా, తెలుగు భాషా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి పంతులు, ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తూర్పింటి నరేష్ కుమార్ మాట్లాడుతూ.. తెలుగు భాష ఔన్నత్యం, ప్రశస్థి, తెలుగు సాహిత్యాన్ని వ్యవహారిక భాషలో రాయడానికి గిడుగు రామ్మూర్తి విశేష కృషి చేసినట్లు కొనియాడారు.అలాగే భారతదేశం తరఫున వరుసగా 3 ఒలింపిక్ క్రీడల్లో బంగారు పతకాలు సాధించి పెట్టి, భారత హాకీ స్వర్ణ యుగానికి ధ్యాన్ చంద్ నాంది పలికారన్నారు. మహనీయుల కృషి, పట్టుదలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులంతా ధ్యాన్ చంద్ని ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో తద్వారా జీవితంలో ఉన్నత స్థాయిని చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిడి కమలాకర్,అధ్యాపకులు మంగమ్మ,అబ్దుల్ మోషిన్,రమేష్,వేణు,నరసింహులు,గంగాధర్,ఖదీర్,అంజనీ దేవి,హేమలత,సాహిత్య,ఉదయ,వేణుగోపాల్,మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు

# వైద్యరంగంలో కొత్తగూడెం జిల్లా కేంద్రం మరింత బలపడాలి.

- సేవా దృక్పథంతో వైద్యశాలలను నిర్వహించాలి.
- వైద్య సేవలు పేదవర్గాల హక్కుగా మారే రోజులు రావాలి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.
- శ్రీ ఉషా మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపిన నేత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఆగస్టు 29,**కొత్తగూడెం : ఏజెన్సీ గ్రామాలకు కేంద్రంగా ఉన్న కొత్తగూడెం పట్టణం వైద్యరంగంలో మరింత బలోపేతం కావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని ఓల్డ్ డిపో ఏరియాలో నూతనంగా ఏర్పాటుచేసిన 'శ్రీ ఉషా మల్టీ స్పెసిలిటీ అండ్ డయాలసిస్ ఆస్పత్రిని' శుక్రవారం అయన ప్రారంభించి ఆస్పత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైద్యశాల వివిధ జబ్బులు, ప్రాణాంతక వ్యాధులు, కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పేదవర్గాల ఆధునిక వైద్య సౌకర్యంలో అందుబాటులోకి వస్తుండటం శుభపరిణామమన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు కేవలం లాభాల కోసం కాకుండా ప్రజాసేవా భావంతో ముందుకు రావాలని, బలహీన వర్గాల ప్రజలకు తక్కువ ధరల్లో అవసరమైతే ఉచిత సేవలు అందించే దిశగా కృషి చేయాలని సూచించారు. వైద్యసేవలు అందరికీ హక్కుగా మారేలా ప్రభుత్వము కూడా ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించి, పేదలకు సహాయం అందించాలి అని డిమాండ్ చేశారు. ప్రారంభ కార్యక్రమంలో వైద్యులు నాగరాజు, విజయకుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు నయీమ్ ఖురేషి, మాజీ కౌన్సిలర్లు యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణాచారి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పిటిసి ప్రభావతిని పరామర్శించిన సిపిఐఎం బృందం.....!



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 29,**ఇటీవల ప్రమాదానికి గురైన భద్రాచలం మాజీ జడ్పిటిసి సిపిఐఎం సీనియర్ నాయకులు జిఎస్ శంకర్రావు సతీమణి జి ప్రభావతిని సిపిఐ ఎం బృందం శుక్రవారం తన నివాస గృహంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభావతి త్వరగా కోలుకొని ప్రజా జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. ప్రభావతి శంకరరావు దంపతులు తమ వయసు ఆరోగ్యం తో సంబంధం లేకుండా నిరంతరం కుటుంబ వ్యాపార పనులతో పాటు అనేక రకాల సేవా కార్యక్రమాలలో ముందునటం అభినందనీయమని అదే సందర్భంలో తమ ఆరోగ్య విషయంలోను సైతం తగిన జాగ్రత్త తీసుకోవాలని కోరారు. ప్రభావతి భద్రాచలం జడ్పిటిసిగా పనిచేసిన కాలంలో భద్రాచలం పట్టణంతో పాటు మండలంలో సమగ్ర అభివృద్ధి చేశారని ఈ సందర్భంగా మచ్చ గుర్తు చేశారు. పార్టీ శ్రేణుల కుటుంబాలకు ఎప్పుడూ తోడుగా ఉంటుందని మచ్చ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ ములుగు జిల్లా నాయకులు కొప్పుల రఘుపతి పట్టణ కమిటీ సభ్యులు సంద్ర భూపేంద్ర మహిళా సంఘం నాయకులు ఎర్రశెట్టి భవాని తదితరులు ప్రభావతిని పరామర్శించారుద

# అశ్వాపురం ఆధార్ నిర్వాహకుడు వెలమ రాజేందర్ కు ప్రశంసా పత్రం.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),ఆగస్టు 29,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల సౌకర్యార్థం గత నెలలో నిర్వహించిన ఆధార్ మెగా క్యాంపుకు సంపూర్ణ సహకారం అందించిన ఈ ఎస్ డి ఆధార్ నిర్వాహకుల, ఆపరేటర్ల కృషిని కలెక్టర్ కార్యాలయం ప్రత్యేకంగా గుర్తించింది.
అశ్వాపురం, పరిసర మండలాల్లో ప్రజలు ఎదుర్కొన్న సాంకేతిక సమస్యలను ఓపికగా పరిష్కరించి, నిరంతరంగా ఆధార్ సేవలు అందిస్తున్న అశ్వాపురం ఆధార్ సెంటర్ ను ప్రత్యేకంగా అభినందించింది. ఈ సందర్భంలో ఉత్తమ ఆధార్ సేవల నిర్వాహకుడిగా అశ్వాపురం ఆధార్ నిర్వాహకుడు వెలమ రాజేందర్ ను ఈ ఎస్ టి చేతుల మీదుగా కలెక్టర్ కార్యాలయం ప్రశంసా పత్రంతో సత్కరించింది.

# బునాది గాని కాలువ పరిధిలోని భూములు నీళ్లు లేక విలవిల.



**సి కే న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు ఆగస్టు 29.**వలిగొండ మండలంలో మూసి పరివాహక గ్రామాలు జలదిగ్బంధంలో, బునాదిగాని కాలువ పరిధిలోని గ్రామాల భూములు నీళ్ల లేక వెలవెల...
భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ళ సుదర్శన్ గారి ఆధ్వర్యంలో బునాది గాని కాలువ ను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణ రెడ్డి గారు హాజరు కావడం జరిగింది. వారు మాట్లాడుతూ ఈ వలిగొండ మండలంలో మూసి పరివాహక గ్రామాలు జలధిర్బంధంలో అల్లాడుతుంటే, ఇదే మండలంలో ఉన్న బునాది గాని కాలువ పరిసర గ్రామాల ప్రజలు నీళ్ల సదుపాయం లేక తమ యొక్క భూములను బీడు భూములుగా ఉంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు ఎద్దేవా చేశారు. ఈ బునాది గాని కాలువ పనులను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడు పట్టించుకోవడంలేదని, ఈ కాలువ గనుక వెడల్పు చేసి, కాలువ లోపట మొలసినటువంటి చెట్లను, బండరాలను తొలగించినట్లయితే ఈ కాలువ గుండా నీళ్లు సక్రమంగా ప్రవహించి పైల్వాన్ పురం గ్రామ పరిధిలోని బునాది గాని చెరువు నిండి ఆ చెరువు కింద ఉన్నటువంటి రైతుల యొక్క భూములు సస్య శ్యామలం అయితాయని వారు తెలియజేశారు. కానీ ఈ కాంగ్రెస్ ఎమ్మెల్యే సొంత మండలం ఐ కూడా ఈ కాలువ గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడం చాలా సిగ్గుచేటని వారు విమర్శించారు. ఈ కాలువ ద్వారా వచ్చి నీటిని బునాదిగాని చెరువు నిండడం వల్ల మండలంలోని పులిగిల్ల, దాసిరెడ్డిగూడెం పరిసర గ్రామాలే కాక, ఆత్మకూరు మండలంలోని కాటేపల్లి, ధర్మారం పరిసర గ్రామాలు కూడా ఈ నీటితో సస్యశ్యామలం అయితాయని తెలియజేశారు. ఇక్కడి కి వచ్చిన రైతులతో మాట్లాడుతుంటే ఈ పంటకు కూడా నీరు రాకుండా తొక్క పురం గ్రామ పరిధిలోని కాపు గూడెం దగ్గర కల్వర్టు పనులు అసంపూర్తి కారణంగా ఈ పంటకు ఈ కాలువకుండా వర్షపు నీళ్ళు రాకుండా అడ్డుకట్ట వేయడం వల్ల, కనీసం ఈ పంట కు పూర్తి నీటిని వినియోగించుకోలేకపోయామని తెలియజేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, ఎంపీ గారు స్పందించి ప్రభుత్వంతో మాట్లాడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల భారతీయ జనతా పార్టీ మండల శాఖ, జిల్లా శాఖల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు నరోత్తం రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష, జిల్లా నాయకులు మైసొల్ల రామ నర్సు, బిజెపి వలిగొండ మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షులు గంగాధరీ దయాకర్, మందుల నాగరాజు, యువర్ మోర్చా జిల్లా నాయకులు బుంగమట్ల మహేష్, యువమోర్చా మండల అధ్యక్షుడు మందడి రంజిత్ రెడ్డి, పైల్వాన్ పురం బూత్ అధ్యక్షులు బంధారపు లింగస్వామి, కర్రే రామకృష్ణ, నవీన్ రెడ్డి, సందీపు, మహేష్, రైతులు పైళ్ళ దేవలాల్ రెడ్డి, గొర్ల ఐలయ్య, గొర్ల శ్రీశైలం, గొర్ల పాండు తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొదటి ప్రమాద హెచ్చరిక జారీ..



GODAVARI FLOODS-2025

FAX/MAIL MESSAGE

TO : THE COLLECTOR & DISTRICT MAGISTRATE, BHADRADRI KOTHAGUDEM.
INFORM : THE PROJECT OFFICER, ITDA, BHADRACHALAM
FROM : THE SUB COLLECTOR BHADRACHALAM.

RC.NO. E/ 593 /2025, DATED.29 -08-2025 AT 07:22 PM

GODAVARI FLOODS 2025(.) BHADRADRI KOTHAGUDEM DISTRICT(.) BHADRACHALAM DIVISION & MANDAL (.) THE PRESENT WATER LEVEL REACHED 43' FEET (FORTY THREE FEET) ON 29-08-2025 AT 07:22 PM (.) FIRST WARNING ISSUED(.) FORECAST INDICATES FURTHER RISE (.) ALL THE FLOOD DUTY OFFICERS TAKE ACTION AS PER THE GODAVARI FLOOD MANUAL (.)

SUB COLLECTOR, BHADRACHALAM

COPY TO:
THE SUPERINTENDENT OF POLICE, BHADRADRI KOTHAGUDEM AND CIRCLE INSPECTOR (COMMUNICATIONS).
THE ASSISTANT SUPERINTENDENT OF POLICE, BHADRACHALAM.
THE REVENUE DIVISIONAL OFFICER, KOTHAGUDEM.
THE SUB-DIVISIONAL POLICE OFFICER, MANUGURU.
THE TAHSILDAR, CHARLA, DUMMUGUDEM, BHADRACHALAM, PINAPAKA, MANUGURU, ASWAPURAM, BURGAMPAD,
THE DISTRICT PUBLIC RELATIONS OFFICER, BHADRADRI KOTHAGUDEM
THE SUB-INSPECTOR OF POLICE, CHARLA, DUMMUGUDEM, BHADRACHALAM, PINAPAKA, MANUGURU, ASWAPURAM, BURGAMPAD..
ALL CONTROL ROOMS AND SUB-CONTROL ROOMS.
ALL SECTORAL OFFICERS.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 29,**శుక్రవారం సాయంత్రం 07.22 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 43.00 అడుగులకు చేరుకున్నది . ప్రస్తుతం 9,32,288 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో గోదావరిలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.
గోదావరి నది పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు . వరద పరిస్థితులను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తున్నదని, ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే అవసరమైన చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు. ప్రజలు రక్షణ చర్యల్లో సహకరించాలని, అధికారుల సూచనలను ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ కోరారు. అత్యవసర సేవలకు కంట్రోల్ రూమ్ నెంబర్లకు సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# భద్రాచలం ద్వారకా నగర్ కాలనీలో వినాయక స్వామికి 3వ రోజు ప్రత్యేక పూజలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 29,**వినాయకచవితి వేడుకలను పురస్కరించుకొని భద్రాచలం పట్టణంలో ద్వారకా నగర్ కాలనీ నందు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మూడో రోజు ప్రత్యేక పూజా కార్యక్రమంలో భాగంగా మహిళలు భక్తి భావంతో కుంకుమ పూజలు నిర్వహించారు. వినాయకుడికి ప్రత్యేక అలంకరణలు, నైవేద్యాలు సమర్పించగా, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.
ఈ యొక్క కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు....

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- 20 నెలల కాలంలో వెంకటగిరి ప్రాంతంలో 10 కోట్ల 40 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపట్టాం
- పేదలకు ఇండ్ల స్థలాల పంపిణీకి చర్యలు
- ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి వెంకటగిరిలో 33/11 కె.వి. సబ్ స్టేషన్, చింతపల్లిలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు -29:**
ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ పేదలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.
మంత్రివర్యులు, శుక్రవారం ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి వెంకటగిరి ప్రాంతంలో 33/11 కె.వి. సబ్ స్టేషన్, చింతపల్లి గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వెంకటగిరి ప్రాంతంలో లో 2 కోట్ల 55 లక్షల రూపాయలతో చేపట్టిన మిని స్టేడియం నిర్మాణ పనులు జరుగు తున్నాయని, త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని అన్నారు. నేడు 2 కోట్ల 50 లక్షల రూపాయలతో 33/11 కె వి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసు కున్నామని అన్నారు. వెంకటగిరి ప్రాంతంలో 2 కోట్ల 15 లక్షలతో అంతర్గత సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నామని అన్నారు. ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి ఇందిరమ్మ కాలనీ ఫేజ్ 2 వరకు కోటి 71 లక్షలతో బీటీ రొడ్డు, వెంకటగిరి ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి ఖమ్మం వరకు కోటి 32 లక్షలతో మరో రోడ్డు మంజూరు చేశామని, వీటికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు. గత 20 నెలల కాలంలో వెంకటగిరి ప్రాంత అభివృద్ధికి 10 కోట్ల 40 లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి గ్రామంలో ఒక కోటి 10 లక్షలతో నిర్మించనున్న చింతపల్లి నుండి ఖమ్మం - వరంగల్ హై వే రోడ్డు నిర్మాణానికి, ఒక కోటి 43 లక్షలతో నిర్మించనున్న చింతపల్లి నుండి తిరుమలాయపాలెం - ఆరేకోడు బీటీ రోడ్డు నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. చింతపల్లి గ్రామంలో 53 లక్షల రూపాయలతో అంతర్గత సిసి రోడ్లు, డ్రైయిన్లు నిర్మించామని మంత్రి తెలిపారు. చింతపల్లి నుంచి కాసరాజు గూడెం రహదారి సుమారు 19 కోట్ల రూపాయలతో మంజూరు చేసి పనులు ప్రారంభించామని అన్నారు. చింతపల్లి నుండి ఆరేకోడు 2 కోట్ల 75 లక్షలతో మంజూరు చేసామని అన్నారు. చింతపల్లి గ్రామానికి దాదాపు 24 కోట్ల 74 లక్షల రూపాయలు అభివృద్ధి కోసం మంజూరు చేశామని అన్నారు.
గ్రామంలో బీసీ, ఎస్సీ కమ్యూనిటీ హాల్స్, పెండింగ్ ఉన్న రోడ్లు, పాఠశాల అభివృద్ధి పనులకు నిధులను విడతల వారిగా మంజూరు చేసి పూర్తి చేసే బాధ్యత తనదని మంత్రి తెలిపారు. పేదలకు ఇండ్ల స్థలాలు అందించే అవకాశాన్ని పరిశీలించి అర్హులకు చేరేలా చూడాలని మంత్రి రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ 200 యూనిట్ల ఉచితవిద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా సహాయం 12 వేలకు పెంపు, సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, పాత రేషన్ కార్డులలో కొత్త పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతిల్లు అందించే పథకం నిర్లక్ష్యం చేసిందని, ప్రజా ప్రభుత్వం 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో మూడు విడతల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు. అనంతరం 56 మందికి కల్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కులను మంత్రి అందజేశారు.
ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాం ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ముంపు గ్రామాలను పర్యటించిన సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ




**ఆగస్ట్ 29 (సీ కే న్యూస్) చేగుంట:**మెదక్, కామారెడ్డి జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ నుంచి అతి భారీ వర్షాల కు ప్రజలు ఇబ్బంది పడటం వలన సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ శుక్రవారం నాడు పర్యటించారు. హవేలీ ఘనపూర్ మండలం పోచమ్మరల్ బూరుగుపల్లి గాజిరెడ్డిపల్లి వాడి రాజపేట తదితర ముంపుకు గురైన గ్రామాల ను పరిశీలించారు సందర్భంగా సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మెదక్ కేవల్ కిషన్ భవనంలో విలేఖరితో మాట్లాడుతూ ముంపుకు గురైన ప్రాంతాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ముందస్తు చర్యలో భాగంగా అధికారులు పట్టించకపోవడం పట్ల మెదక్ జిల్లాకు తీరని నష్టం జరిగిందని అన్నారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్న అధికారులు స్పందించకపోవడం వరదల్లో చిక్కుకొని ప్రాణాలు పోయినా అధికార పార్టీకి చెందిన ఏ నాయకులు ప్రజలకు ఎలాంటి సాయం అందించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముంపుకు గురైన గ్రామాల ప్రజలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని లేకుంటే వారి కోసం రోడ్డుకి ఉద్యమం చేపట్టి అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి, అడువయ్య , సిపిఎం జిల్లా కార్యదర్శి నరసమ్మ , కామారెడ్డి జిల్లా కార్యదర్శి శేఖర్ , సిపిఎం కార్యవర్గ సభ్యులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా యూరియా సరఫరా...

● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/కూసుమంచి:యూరియా రైతులకు సక్రమంగా అందజేయడం కొరకు పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా సరఫరాకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలోని రైతు వేదికలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి, పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్యాక్స్ ద్వారా సరఫరాకు చర్యలపై జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు, ప్యాక్స్ డైరెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి ఆదేశాల ప్రకారం పాలేరు నియోజకవర్గ పరిధిలో పూర్తిగా ప్యాక్స్ ల ద్వారా యూరియా సరఫరాకు చర్యలు చేపట్టామన్నారు. యూరియా సకాలంలో, సక్రమంగా సరఫరా కు ప్రస్తుతమున్న ప్యాక్స్ కు అదనంగా నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలో 14, ఖమ్మం రూరల్ లో 7, నేలకొండపల్లి లో 2, తిరుమలాయపాలెం మండలంలో 10 క్రొత్తగా ఉప కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. క్రొత్తగా ఏర్పాటుచేస్తున్న ఉప కేంద్రాల నిర్వహణకు ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే ఉన్న 21 ప్యాక్స్ లకు అదనంగా క్రొత్తగా ఏర్పాటుచేసిన 33 ఉపకేంద్రాల ద్వారా యూరియా రైతులకు సక్రమంగా, సజావుగా అందేలా చర్యలు చేపట్టామన్నారు. 2500 ఎకరాలకు ఒక కేంద్రం చొప్పున ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని రైతులకు యూరియా సరఫరాకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో జిల్లా వ్యవసాయ అధికారి జి. పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, వ్యవసాయ శాఖ అధికారులు, ప్యాక్స్ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల దాడిని ఖండించిన కాంగ్రెస్ నాయకులు



సి కె న్యూస్ ప్రతినిధి: స్థానిక 48వ డివిజన్ గణేష్ నగర్ పరిసరాల్లో ఈరోజు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గ ప్రసాద్ ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పూనకొల్లు నీరజ , డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ ,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ, మార్కెట్ చైర్మన్ హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం త్రీ టౌన్ ఇంచార్జ్ ఏ బ్లాక్ అధ్యక్షులు బాలగంగాధర తిలక్ మాట్లాడుతూ భారీ వర్షంతో ఇళ్లలోకి నీరు వచ్చి చేరింది. స్థానికుల సమాచారంతో సమస్యను స్థానిక కాంగ్రెస్ నాయకుడు అల్లె సాయికిరణ్ మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మేయర్ యంత్రాన్ని పంపించడంతో నీరు వెళ్లి పోయేలా దగ్గర ఉండి కాల్వ శుభ్రం చేయిస్తు న్నారు. అక్కడికి వచ్చిన స్థానిక కార్పొరేటర్ తోట గోవిందమ్మ భర్త రామారావు, కొడుకు రమేశ్, మరికొందరు సాయికిరణ్ ను దుర్భాష లాడటంతో పాటు దాడి చేశారని వివరించారు.ఈ విలేకరుల సమావేశంలో నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి.. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

● స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్




సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలకు వార్డుల వారిగా డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టోరోల్ గ్రామ పంచాయతీ, మండల పరిషత్ కార్యాలయాల్లో ఈ నెల 28 న ప్రదర్శించామన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై కార్యాచరణ చేశామన్నారు. అసెంబ్లీ ఓటర్లను వార్డుల వారిగా గ్రామ పంచాయతీ ఎలక్టోరోల్ పై తిరిగి కూర్పుకు సంబంధించి అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30 లోగా సంబంధిత ఎంపిడివో కు సమర్పించాలన్నారు. ఇట్టి అభ్యంతరాలను ఈ నెల 31 న పరిష్కరించి, సెప్టెంబర్ 2 న వార్డుల వారిగా గ్రామ పంచాయతీ తుది ఫోటో ఎలక్టోరల్ రోల్స్ పబ్లికేషన్ చేయనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. జిల్లాలో 571 గ్రామ పంచాయతీలకు గాను 5 వేల 214 వార్డులు ఉన్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. 8 లక్షల 2 వేల 690 ఓటర్లకు 5 వేల 214 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశామన్నారు. ఈ నెల 30 న మండల స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగపద్మజ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధులు స్వర్ణ సుబ్బారావు, పసుమర్తి శ్రీనివాస్, బహుజన సమాజ్ పార్టీ నుండి మిట్టపల్లి కిషోర్, బిజెపి నుండి జి. విద్యాసాగర్ రావు, వై. రాఘవ రావు, సిపిఐ(ఎం) నుండి బండి రావెలు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ఏ. గోపాల్ రావు, ఎస్. రాజయ్య, భారత రాష్ట్ర సమితి నుండి బి. తిరుమల రావు, బెల్లం వేణుగోపాల్, బంక మల్లయ్య, తెలుగుదేశం పార్టీ నుండి కె. కరుణాకర్, ఎం. లహరి, సీపీఐ నుండి ఎం. శ్రీనివాసరావు, ఎస్. నరసింహ రావు, సిపిఐ(ఎంఎల్) ప్రతినిధి ఝాన్సీ లక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ క్రీడా కార్యక్రమాలు దేశానికి ఆదర్శం

● ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం
● స్వర్గీయ ధ్యాన్ చంద్ కు ఘనమైన నివాళి
● ధ్యాన్ చంద్ జీవితము క్రీడా రంగానికి స్ఫూర్తి
● క్రీడా దినోత్సవం సందర్భంగా పలువురికి నగదు పురస్కారాలు




సి కె న్యూస్ ప్రతినిధి:భారత క్రీడలకు చిరస్థాయిగా ప్రేరణ నిచ్చిన మహానుభావుడు ధ్యాన్ చంద్ స్ఫూర్తితో క్రీడా సమాజం ముందుకెళ్లాలని తెలంగాణ రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.

ఈరోజు గచ్చిబౌలి స్టేడియంలో జరిగినజాతీయ క్రీడా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన అద్భుతమైన క్రీడా ప్రతిభతో వరుసగా మూడు ఒలంపిక్స్ గోల్డ్ మెడల్ సాధించిన ధ్యాన్ చంద్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి క్రీడాకారుడు ఒలంపిక్స్ మెడల్స్ లక్ష్యంగా ముందుకెళ్లాలని ఆయన అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తున్న ప్రోత్సాహాన్ని అందుకొని

తెలంగాణలో ఒలంపిక్స్ క్రీడలు నిర్వహించడమే కాదు ఒలంపిక్స్ పతాకలు సాధించడంలో కూడా తెలంగాణ క్రీడాకారులు ముందుండాలని మంత్రి అన్నారు.

నూతన క్రీడా విధానం ఇస్తున్న ప్రోత్సాహంతో క్రీడాకారులు తమ ప్రతిభను చాటి తెలంగాణ రాష్ట్రానికి వన్నె తేవాలని ఆయన కోరారు.

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, దేశంలో ఏ రాష్ట్రం నిర్వహించనంత ఘనంగా తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది రోజులపాటు,అత్యంత ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు నిర్వహించి

క్రీడా స్ఫూర్తిని చాటుతున్న తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుతున్నాయని అన్నారు.

ఒక ఏడాది కాలంలోనే అనేక క్రీడా కార్యక్రమాలు నిర్వహించి క్రీడా విధానం ప్రకటించి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ను క్రీడా ప్రముఖులు ప్రశంసిస్తున్నారని ఆయన తెలిపారు.మరిన్ని క్రీడా కార్యక్రమాలతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ క్రీడాభివృద్ధికి దోహదం చేస్తుందని ఆయన తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ క్రీడాల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి, మాట్లాడుతూ, ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోనే వినూత్నమైన విభిన్నమైన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, హైదరాబాద్ నగరంలోనే కాకుండా అన్ని జిల్లా కేంద్రాల్లో క్రీడా శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయని తెలిపారు.

నగదు పురస్కారాలు అందజేత

జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని ఇటీవల వివిధ క్రీడాంశాల్లో పత కాలు సాధించిన

క్రీడాకారులకు నగదు పురస్కారాలతో సన్మానం చేశారు.

41 మంది క్రీడాకారులకు ఒక కోటి 29 లక్షల వరకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు

వరల్డ్ ఆర్చరీ అండర్- 21 బంగారు పతకం సాధించిన చికితా తానిపర్తి కి ఐదు లక్షల నగదు పురస్కారాన్ని,

పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిని శృతికి ఐదు లక్షల రూపాయల నగదు పురస్కారాన్ని షూటింగ్ క్రీడాకారిని ఇషా సింగ్ కు నాలుగు లక్షల నగదు పురస్కారాన్ని పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిని తుడి శ్రీ చందనకు 5 లక్షల నగదు పురస్కారాన్ని ఇండియన్ క్రికెట్ టీం ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ కు 5 లక్షల రూపాయల నగదు పురస్కారాన్ని,

జూలై 20 25 సౌత్ కొరియా జీ చైన్ లో జరిగిన 20వ ఆసియన్ రోలర్ స్కేటింగ్ సీనియర్ ఛాంపియన్ షిప్ లో పత కాలు సాధించిన తేజేష్, కాంతి శ్రీ, శ్రియా మురళి,ఎండూరు ఆకాంక్ష, చలంచర్ల జోహిత్, జియా జయేష్ పటేల్, రక్షిత్ మురళి ఎండూరు సంచిత చౌదరి, ప్రతీక్ లకు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల నగదు పురస్కారాలను అందజేశారు.

జూనియర్ ఓల్డ్ కెన్యాలో జరిగిన జూనియర్ వరల్డ్ రోల్ బాల్ పోటీలో నెగ్గిన ఎం శ్రీశాంకు 5 లక్షల రూపాయలు

రూరల్ స్కేటింగ్ లో మాకన్ సౌరవ్ సింగ్, ఆర్ కావ్య శ్రీలకు నాలుగు లక్షల రూపాయల చొప్పున నగదు పురస్కారాలను మోక్షిత్ రామ్ రెడ్డికి 2 లక్ష రూపాయల నగదు, పురస్కారాన్ని, ఉమెన్స్ సాఫ్ట్ బాల్ ఆసియా కప్ లో పాల్గొన్న ప్రవల్లికకు రెండు లక్షల రూపాయలు, రోలర్ స్కేటింగ్ క్రీడాకారిని నయన శ్రీ కి 75 వేల పురస్కారం

షూటింగ్ క్రీడాకారుడు లీలా ప్రసాద్ రాజుకు 75 వేల రూపాయల నగదు పురస్కారం

షూటింగ్ క్రీడాకారిని కర్ణికకు 50 వేల నగదు పురస్కారం

చెస్ క్రీడాకారులు శివంశికకు 50 వేల నగదు పురస్కారం, అంద చెస్ క్రీడాకారుడు ఆకాశకు 75 వేల నగదు పురస్కారం అందజేశారు. పారా క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలు

ఈ జాతీయ క్రీడల్లో పారా క్రీడాకారులకు కూడా పెద్ద ఎత్తున నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.

పారా టైక్వాండో క్రీడాకారుడు గౌతమ్ యాదవ్ కు 5 లక్షల నగదు పురస్కారాన్ని పారాత్రోబాల్ క్రీడాకారిని భాగ్యకు రెండు లక్షల నగదు పురస్కారాన్ని

పారా టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి విజయ దీపికకు 75 వేల నగదు పురస్కారాన్ని, పారా టేబుల్ టెన్నిస్ క్రీడాకారుని కి 50 వేల నగదు పురస్కారాన్ని, పారా టైక్వాండో క్రీడాకారుడు కే శివకు నాలుగు లక్షల నగదు పురస్కారాన్ని పారా అథ్లెటిక్స్ క్రీడాకారిణి లోకేశ్వరికి మూడు లక్షల నగదు పురస్కారాన్ని పారా టైక్వాండో క్రీడాకారిణి కృష్ణవేణికి 3 లక్షల నగదు పురస్కారాన్ని, టైక్వాండో క్రీడాకారుడు ఎం లింగప్పకు 25 వేల నగదు పురస్కారాన్ని, పారా కరాటే క్రీడాకారుడు సాయి ప్రభాత్ కు 75 వేల నగదు పురస్కారాన్ని మంత్రి చేతుల మీదుగా అందజేశారు

గురు వందనం ప్రారంభం

క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న కోచులకు ఆపదలో ఆపన్న హస్తం అందించాలన్న ఉద్దేశంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ రూపొందించిన గురు వందనం బీమా పథకాన్ని మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా ఇటీవల వివిధ పథకాలు సాధించిన తెలంగాణ క్రీడాకారులను తీర్చిదిద్దిన పలువురు కోచులను ఈ సందర్భంగా సన్మానించారు.

పి రామకృష్ణ కయా కింగ్

కానోయింగ్ కోచ్,ఎం ప్రవీణ్ కుమార్ పవర్ లిఫ్టింగ్ కోచ్

నితేష్వరి దేవి కోచ్, రవికుమార్ హ్యాండ్ బాల్ కోచ్,ఖదీర్ రోలర్ ఐస్ కేటింగ్ కోచ్, ఎం శ్రీనివాస్ అథ్లెటిక్ కోచ్, స్కేటింగ్ కోచ్ అర్జున అవార్డు గ్రహీత

అనుప్ కుమార్ యామ లను ఈ సందర్భంగా సన్మానించారు. అదేవిధంగా స్పోర్ట్స్ అథారిటీ అధికారులను సిబ్బంది పలువురుని ఈ సందర్భంగా సన్మానించారు. వివిధ క్రీడా కార్యక్రమాల్లో స్పోర్ట్స్ అథారిటీ సమన్వయం ఆకారం అందజేసిన ఫ్యూచర్ ఒలంపియన్స్ సంస్థకు హైదరాబాద్ రన్నర్స్ కు సెలబ్రేషన్ మేకర్స్ సంస్థ ప్రతినిధులను క్రీడా శాఖ మంత్రి అభినందించారు.

ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోని బాలాదేవి తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి,కోశాధికారి సతీష్ గౌడ్

వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు

స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు స్టేడియం అడ్మినిస్ట్రేటర్లు కోచులు సిబ్బంది క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వ పాలన.....

● రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
● అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
● 7 లక్షల నూతన రేషన్ కార్డులు జారీ
● కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, జిపి భవనం ప్రారంభం, పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూ లను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/ కూసుమంచి, ఆగస్టు 29: పేదల సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

మంత్రి, శుక్రవారం కూసుమంచి మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించి, పిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూస్, రెండు జతల సాక్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గతంలో ఉన్న బీటీ రోడ్డు గత సంవత్సరం వచ్చిన వరదలో కొట్టుకొని పోయిందని, కోటి 22 లక్షలతో పాలేరు పిడబ్ల్యుడి రోడ్డు నుంచి హత్య తండా వరకు బీటీ రోడ్డు మరమ్మతుల, పునరుద్ధరణకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. హత్యతండా గ్రామానికి లింక్ కెనాల్ తో కలుపుకొని సుమారు 249 కోట్లు మంజూరు చేసుకున్నామని అన్నారు.

గతంలో వరదలకు దెబ్బతిన్న కాలువలు, రోడ్ల మరమ్మత్తు పనులు, అంతర్గత సీసీ రోడ్డు, పశు వైద్యశాల, త్రాగునీటి సరఫరా పనులు, లింక్ కెనాల్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. టెండర్ ప్రక్రియ త్వరగా ముగించి అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని అన్నారు.

మల్లాయిగూడెం నుంచి భగత్ వీడు వరకు 3 కోట్ల 30 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, 45 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, త్రాగునీటి సమస్యలు పరిష్కరించామని, ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత 3 కోట్ల 76 లక్షలు ఖర్చు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. లింగారంతండాలో 20 లక్షల రూపాయలతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవనం నేడు ప్రారంభించామని అన్నారు. ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి లింగారం తండా వరకు కోటి 28 లక్షలతో రోడ్డు మంజూరు చేసామని, ఈ పనులు వర్షాకాలం ముగిసే నాటికి టెండర్ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈ గ్రామానికి 46 లక్షల అంతర్గత సిసి రోడ్లు అందించామని అన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసిన తర్వాత లింగారాం తండా, గన్యా తండా వేరు వేరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ భవనానికి ప్రహరీ గోడ, అంగన్వాడీ భవనం త్వరలో మంజూరు చేస్తామని అన్నారు.

జీళ్ల చెరువు గ్రామంలో 2 కోట్ల 25 లక్షలతో నిర్మించనున్న ఆర్ అండ్ బి రోడ్డు నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ వరకు ఉన్న ఘాట్ రోడ్డు, 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. జీళ్ళ చెరువు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం డబుల్ లైన్ రోడ్డు, సైడ్ డ్రైయిన్లతో అద్భుతంగా తీర్చిదిద్దే దిశగా డిజైన్ చేశామని, ఈ రోడ్డు త్వరగా పూర్తి చేసి ఆలయానికి వచ్చే భక్తులకు ఉపయోగంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత ప్రజల దీవెనలతో పేదల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, 7 లక్షల రేషన్ కార్డులు జారీ, రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ నిధుల జమ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు అందించామని, క్వింటా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు.

పేదల సొంతింటి నిర్మాణాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే 4.5 లక్షలు ఇండ్లు మంజూరు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 3500 పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, 4 విడతల్లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తు న్నామని, ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు విడుదల చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజులలో అర్హులైన పేదలందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు.

సంక్షేమ హాస్టల్స్ లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జెస్ పెంచడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రస్తుత సీజన్ లో మంచి వర్షాలు కురిసాయని, వర్షాకాలం చివరి దశకు చేరుకుంటున్న నేపథ్యంలో సెప్టెంబర్ నెల నుంచి మళ్ళీ అభివృద్ధి పనులలో వేగం పెంచాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.

20 లక్షల రూపాయలతో నూతన పంచాయతీ కార్యాలయం నిర్మించుకున్న లింగారంతండా గ్రామస్తులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజులలో కొత్తగా వచ్చే కార్యవర్గం గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి లింగారం తండ గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకుని వెళ్లాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

మంత్రి చొరవతో ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు వేగంగా పడుతున్నాయని , లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

అనంతరం కూసుమంచి మండలం జీళ్లచెరువు ఎం.పి.పి.ఎస్. పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో షూస్, రెండు జతల సాక్స్ లను మంత్రి పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, డిప్యూటీ సిఈఓ నాగపద్మజ, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్యాక్స్ కేంద్రాల ద్వారా రైతులకు యూరియా సరఫరాకు చర్యలు.....

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- యూరియా పంపిణీలో చిన్న అవకతవకలు జరిగినా స్పాట్ లో సస్పెండ్
- కూసుమంచి క్యాంపు కార్యాలయంలో యూరియా సరఫరాపై సమీక్షించిన మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/ కూసుమంచి :** పాలేరు నియోజకవర్గం పరిధిలో ఇక నుంచి ప్యాక్స్ కేంద్రాల ద్వారా మాత్రమే రైతులకు యూరియా సరఫరా జరగాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.
మంత్రివర్యులు, శుక్రవారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి యూరియా సరఫరాపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ నెల నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన స్థాయిలో యూరియా సరఫరా చేయని కారణంగా కొంత యూరియా కొరత మన రాష్ట్రంలో ఉందని అన్నారు. రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్. ఉత్పత్తి సాంకేతిక సమస్యల వల్ల నిలిచి పోయిందని అన్నారు. ఖమ్మం జిల్లాకు రాబోయే 7 రోజులలో 1600 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వస్తుందని అన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్యాక్స్ సోసైటిల ద్వారా మాత్రమే రైతులకు యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. యూరియా అక్రమ రవాణాను అరికట్టాలని అన్నారు.వ్యవసాయ శాఖ ద్వారా క్రమ పద్ధతిలో రైతులకు యూరియా పంపిణీ చేసేందుకు కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. యూరియా పంపిణీలో ఎటువంటి తప్పులు జరగరాదని అన్నారు. గత సంవత్సరం కంటే ఎక్కువ యూరియా అమ్మినట్లు రిపోర్టు ఉన్నప్పటికీ క్షేత్ర స్థాయిలో సమస్య ఉండటం ఆశ్చర్యకరంగా ఉందని అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా యూరియా అమ్మకం యూనిట్లను పెంచాలని, సహకార శాఖ, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ సిబ్బందిని డిప్యూటేషన్ లో తీసుకోవాలని, పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని, రైతులకు నేరుగా యూరియా అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.
పాలేరు నియోజకవర్గంలో ఇక నుంచి ప్రైవేటు రంగానికి యూరియా బ్యాగ్ ఇచ్చే ఆస్కారం లేదని, వ్యవసాయ సహకార సంఘాల నుంచి అదనపు సబ్ సెంటర్లు ఏర్పాటు చేసి యూరియా పంపిణీ చేయాలని, సెప్టెంబర్ సీజన్ ముగిసే వరకు యూరియా అమ్మకాలకు అనుమతిస్తూ టెంపరరీ లైసెన్సులు జారీ చేయాలని అన్నారు. యూరియా పంపిణీలో ఎవరైనా చిన్న అవకతవకలకు పాల్పడిన స్పాట్ లో సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కు మంత్రి స్పష్టం చేశారు. ప్రతి సబ్ సెంటర్ వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. యూరియా పంపిణీ పర్యవేక్షణకు రెవెన్యూ డివిజన్ అధికారినీ నియమించాలని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాకు వచ్చే యూరియా స్టాక్ ఇప్పటి వరకు 60 శాతం మార్కెట్ ద్వారా వ్యవసాయ సహకార సొసైటీలకు, 40 శాతం ప్రైవేటు డీలర్లకు కేటాయించి రైతులకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మంత్రి ఆదేశాలు మేరకు పాలేరు నియోజకవర్గం పరిధిలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఇక నుంచి ప్యాక్స్ ద్వారా మాత్రమే యూరియా పంపిణీకి ఏర్పాట్లు చేస్తామని అన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్రతి ప్యాక్ సొసైటీ పరిధిలో అవసరమైన మేర సబ్ సెంటర్లను అదనంగా ఏర్పాటు చేసి పారదర్శకంగా యూరియా పంపిణీకి చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
ప్రతి సబ్ సెంటర్ పరిధిలో ఉన్న భూమికి తగ్గట్లుగా అవసరమైన ఎరువుల స్టాక్ అందుబాటులో పెట్టాలని, పోలీసుల భద్రతతో ఎకరానికి ఒక బ్యాగ్ చొప్పున రైతులు ఆధార్ కార్డు పట్టాదారు పాస్ పుస్తకం వివరాలు పరిశీలించి నేరుగా యూరియా పంపిణీ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో ఇతర అవసరాలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా సౌకర్యాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి....







- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రత్యేక సమయం కేటాయించాలి
- క్రీడా సంస్కృతిని పెంపొందించేందుకు క్రీడాకారులు పోటీపడాలి
- జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంలో నిర్వహించిన 3కె రన్ ను ప్రారంభించి, పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి భవిష్యత్తులో మరింత మంచి నైపుణ్యాన్ని కనబర్చి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని, ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.
స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. సర్దార్ పటేల్ స్టేడియంలో భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటిన హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులను కలెక్టర్ సన్మానించి, జ్ఞాపికలు అందించారు. వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. మేజర్ ధ్యాన్‌చంద్ దేశానికి చేసిన సేవలు, ఆయన గొప్పతనాన్ని, క్రీడల ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యార్థులు క్రీడల్లో అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో రాణించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ క్రీడల పోటీల వలన ఆరోగ్యం, ఉల్లాసం, సాంఘిక సౌభ్రాతృత్వం పెరిగి శారీరక, మానసిక పనితీరు మరింత మెరుగవుతుందని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు తప్పనిసరిగా క్రీడలకు ప్రత్యేక సమయం కేటాయించాలని, క్రీడలు ఆడటం వల్ల మనకు ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. గ్రామీణా ప్రాంతాల్లో ఉండే విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం అధికంగా ఉంటుందని, ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడల్లో ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సహిస్తుందన్నారు. విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా ఆత్మవిశ్వాసం, ధైర్యం వంటి లక్షణాలు విద్యార్థులలో అలవాడతాయని అన్నారు. క్రీడలలో ఎంపిక అవడం వలన విద్య, ఉద్యోగ ఉపాధి లో మరింత మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు.భారత దిగ్గజం హాకీ ఆటగాడు దేశానికి, క్రీడా రంగానికి ధ్యాన్‌చంద్ చేసిన సేవలు మరువలేనివని కలెక్టర్ కొనియాడారు. భారతదేశానికి క్రీడల్లో కీర్తి సంపాదించి పెట్టిన క్రీడా దిగ్గజం ధ్యాన్‌చంద్ పుట్టిన రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపడం అభినందనీయమన్నారు. యువతకు క్రీడా స్ఫూర్తినిచ్చేందుకు ప్రతిభను చూపి రాష్ట్ర స్థాయి క్రీడల్లో చేరేవారని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోనే యువతకు అందుబాటులో స్టేడియాల సమర్థ వినియోగం, అధునాతన పరికరాలు, కోచ్‌లకు మంచి ప్రమాణాలతో శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం, మంత్రుల సహకారంతో క్రీడాకారులను ప్రోత్సహించడానికి భవిష్యత్తు అవసరాలను దష్టిలో ఉంచుకొని స్టేడియంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ ఇన్ డోర్ స్టేడియంలో యునెక్స్ సన్ రైజ్ 11వ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ బాలబాలికల బాట్మ్ మెంట్ చాంపియన్ షిఫ్ పోటోలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా 3కె రన్ ను సర్దార్ పటేల్ స్టేడియం వద్ద ఆదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, 3కె రన్ లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఇల్లెందు క్రాస్ రోడ్, జిల్లా కోర్టు, ఇందిరనగర్ సెంటర్ నుండి జెడ్పి సెంటర్ మీదుగా రన్ ర్యాలీ సాగింది.
ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, అధికారులు, కోచ్ లు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.












# టి ఆర్ ఆర్ హాస్పిటల్ వినాయక మండపంలో ఘనంగాకుంకుమ పూజ వేడుకలు



పాల్గొన్న మహిళా భక్తులు!

**సి కె న్యూస్ ప్రతినిది:** టి ఆర్ ఆర్ హాస్పిటల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో 9 రోజుల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ కమిటీ వారు ఈరోజు మహిళా భక్తులు అత్యంత ప్రీతిగా చేసే కుంకుమ పూజా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కుంకుమ పూజా కార్యక్రమంలో మహిళలు అధికంగా పాల్గొని ఆ గణనాధుని దైవ దర్శనముతో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తోట గోవిందమ్మ రామారావు గారు ఆ గణనాధుని దర్శనం చేసుకొని కుంకుమ పూజలో పాల్గొన్న మహిళా మణులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తోట లక్ష్మణ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు



# ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్ష కిట్లు.....

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- కాటమయ్య రక్షక కిట్లను గీత కార్మికులు వినియోగించాలి
- పేదల పక్షపాతిగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుంది
- కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కాటమయ్య కిట్లను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/ కూసుమంచి :**
ప్రమాదాల నివారణ కొరకు కాటమయ్య రక్షక కిట్లను గీత కార్మికులు తప్పనిసరిగా వినియోగించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి, కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి (80) మంది లబ్ధిదారులకు కాటమయ్య కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కల్లుగీత కార్మికులకు పూర్తి స్థాయిలో కాటమయ్య రక్షక కిట్లను అందించే దిశగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా కుల వృత్తులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల, కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కిట్ల పంపిణీ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఈత చెట్లు ఎక్కే సమయంలో కార్మికులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా సాంకేతికంగా, శాస్త్రీయంగా కాటమయ్య రక్షక కిట్లను తయారుచేయడం జరిగిందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు భరోసా కల్పించామని అన్నారు. రైతులకు మద్దతుగా 21 వేల కోట్లతో 2 లక్షల వరకు పంట రుణమాఫీ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ, క్వింటా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు.
దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన రేషన్ కార్డు సమస్యలను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కరించి 7 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. పేదలకు అండగా ఉండే మన ప్రభుత్వం మొదటి విడత నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని అన్నారు. రాబోయే రోజులలో ప్రతి ఒక్క అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. గీత కార్మికుల సమస్యల తొలగించేందుకు ప్రభుత్వం భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు.
కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 80 మంది గౌడ సోదరులకు కాటమయ్య రక్షక కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. గతంలో గౌడ సోదరులు అనేక మార్లు కల్లు తీసే సమయంలో ప్రమాదాలకు గురై కాళ్ళు, చేతులు విరగటం, మరణించిన దుర్ఘటనలు సంభవించాయని, చిన్నతనం నుంచి జగిత్యాల జిల్లాలో పెరిగిన తాను ఇటువంటి సంఘటనలు చూశానని అన్నారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి తయారు చేసిన కాటమయ్య రక్షక కిట్లు కల్లు గీత కార్మికులు పూర్తిస్థాయిలో వినియోగించుకుని ప్రమాదాల నుంచి బయటపడాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి, కూసుమంచి మండల తహసీల్దార్ రవి కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు పర్యాటక జిల్లా నా.?

- ప్రమాద జిల్లా నా అక్క?
- "మేడారం జాతర కె జాతీయ రహదారుల రోడ్ల రంగులు.."
- "ప్రభుత్వానికి కానరాని జీడి వాగు వంతెన.."
- "శాశ్వత పరిష్కారం లేని ములుగు జిల్లా రహదారులు..!"
- "పార్టీ కండువా నీడలో రహదారి కాంట్రాక్టర్ల హవా..!"
- "జిల్లా ప్రజావాణి సభ లో రహదారుల ఊసే లేదా కలెక్టర్ సాబ్.?"



**"ములుగు జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి భార్గవ్"** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి జిల్లాలతో పోల్చుకుంటే" ఆర్థిక వనరులతో పచ్చని పంట పొలాలతో ప్రకృతి ఒడిలో పర్యాటకులను ఉల్లసింపచేస్తున్న జిల్లా ఏదైనా ఉంది అంటే' అది ములుగు జిల్లానే.! విదేశీ భామలను సైతం జిల్లా అందాలతో ఆకట్టుకున్న ములుగు జాతీయ రహదారులకు గ్రహణం పట్టిన వైనం దర్శనం ఇస్తున్నాయి. ఏ ప్రభుత్వం వచ్చినా కల్లబొల్లి కబుర్లు చెబుతూ ప్రతిపక్షాలపై నిందలు వేస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారే కానీ.! జిల్లాలోని జాతీయ రహదారులకు మాత్రం శాశ్వత పరిష్కార మార్గం చూపలేకపోతున్నారు...తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన.. ములుగు జిల్లాలో జిల్లా ఉన్నతాధికారులు మారిన.. జిల్లా రహదారుల విషయంలో ఫలితం మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉంది ప్రస్తుత పరిస్థితి... ములుగు జిల్లాలోని రహదారులపై ప్రయాణికులు ప్రయాణం చేయాలి అంటేనే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని పయనించాల్సి వస్తుంది....దీనికి నిదర్శనం ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా నమోదు అవుతున్న రహదారి ప్రమాదాలే దర్శనం.. రహదారి ప్రమాదాలు సంభవించి ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయినప్పుడు మాత్రమే ప్రభుత్వంలో చలనం వస్తుంది కానీ, ప్రమాదాలు జరగకుండా మాత్రం చర్యలు తీసుకోలేక పోతుంది ప్రభుత్వం, రహదారుల మరమ్మత్తుల విషయంలో కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తున్న, తొలకరి చినుకులకే రోడ్లు అంత గుంతల మయం అవుతున్నాయి... రోడ్ల మరమ్మత్తుల విషయంలో నాణ్యత లోపించడం వలనే మూడు నెలలు కాకముందే రోడ్ల పరిస్థితి ముగిసిపోతుంది... ఇంత జరిగినా సంబంధిత రోడ్డు కాంట్రాక్టర్లపై జిల్లా ఉన్నతాధికారి చర్యలు తీసుకోకుండా పైగా.! జాలి చూపడం గమనరహం... ఇకనైనా జిల్లా యంత్రాంగం మొద్దు నిద్రను విడి రోడ్ల మరమ్మత్తుల విషయంలో పనులను ముమ్మరం చేయాలని జిల్లా వ్యాప్తంగా ప్రయాణికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు...

## ఘనంగా మాతృభాష దినోత్సవ వేడుకలు

యువత బాధ్యత తెలుగు భాష పరిరక్షణ



**నక్కపల్లి సి కె న్యూస్ ప్రతినిధి** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం పెద్ద బోదుగల్లం హైస్కూల్లో చిన్నారుల పద్య పఠనం పలువురు విద్యార్థులను ఆకట్టుకుంది. హెచ్ఎం ఎస్ జయశ్రీ ఆధ్వర్యంలో తెలుగు ఉపాధ్యాయుడు ఎన్ వి ఎస్ ఆచార్యులు ఈ పోటీలను నిర్వహించారు . గత కొంతకాలంగా పద్యపఠనంపై ఉపాధ్యాయుడు ఆచార్యులు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించారు.. దీనిలో భాగంగా శుక్రవారం మాతృభాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాషకు ఎనలేని సేవలందించిన గిడుగు రామ్మూర్తి పంతులు గారి గురించి విద్యార్థులకు తెలియజేశారు. వచన వ్యవహారిక భాషకు గిడుగు రామ్మూర్తి చేసిన సేవలను తెలియజేశారు అనంతరం విద్యార్థులు వేమన సుమతి వంటి వివిధ శతక పద్యాలను రాగయుక్తంగా ఆలపించి పలువురును ఆకట్టుకున్నారు.ప్రతీ విద్యార్థికీ వంద పద్యాలు రాగ భావ యుక్తంగా వచ్చేలా శిక్షణనిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెదగుమ్మలూలు ఆదర్శపాఠశాల ప్రధానోపాధ్యాయుడు చోడిశెట్టి సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఎన్ వి ఎస్ ఆచార్యులు, ఎస్. పాల్గుణ రావు కుమారి, రమేష్ బాబు, నాగేశ్వరరావు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో యూరియా పంపిణీ.



**నక్కపల్లి సి కె న్యూస్ ప్రతినిధి,** నక్కపల్లి మండలం, ఉప్మాక గ్రామ రైతుసేవ కేంద్రంలో ఖరీఫ్ సీజన్లో రైతులకు అవసరమైన "యూరియాను శుక్రవారం రైతులకు అందించడం జరిగింది. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతులుకు అవసరమైన ఎరువులను సకాలంలో అందించడానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, ఎక్స్ జెడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు, గ్రామ సర్పంచ్ ప్రగడ వీరబాబు, గ్రామ టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి జగదీశ్వరరావు,టీడీపీ నాయకులు కొంకిపూడి దొరబాబు, ఎలమంచిలి రమణబాబు, గుద్దటీ సత్యనారాయణ జనసేన నాయకులు తోట అప్పారావు సచివాలయ హార్టికల్చర్ అసిస్టెంట్ రవికుమార్, పంచాయతీ సెక్రెటరీ జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారుద

## స్త్రీ శక్తి కార్యక్రమం జయప్రదం చేయండి .. కోప్పిశెట్టి వెంకటేష్



**నక్కపల్లి సి కె న్యూస్ ప్రతినిధి** పాయకరావు పేట నియోజకవర్గం, నక్కపల్లి మండలం, టోల్ గేట్ దగ్గర గల భారతి కన్వెన్షన్ హాల్ నందు శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి , పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేసు, పర్యవేక్షణలో రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథులుగా విచ్చేస్తారు 2000 వేల మంది స్త్రీలతో స్త్రీ శక్తి వరం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలనీ, నాలుగు మండలాల టిడిపి పార్టీ ప్రెసిడెంట్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరుచున్నాము.

## కొత్తూరు పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ .



**అనకాపల్లి సి కె న్యూస్ ప్రతినిధి:**రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ అనకాపల్లి జిల్లాలో గల కొత్తూరు పంచాయతీని అకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పంచాయతీరాజ్ శాఖలో అమలు జరుగుతున్న ఆన్ లైన్ (స్వర్ణ పంచాయితీ)ఇంటి పన్నుల వసూళ్లపై కార్యదర్శి సుభాష్, బిల్ కలెక్టర్ డి అప్పారావులతో ప్రత్యేకంగా మాట్లాడారు. పంచాయతీలో ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారా లేదా అనే విషయాలను స్వయంగా పరిశీలించారు. కమిషనర్ వెంట డిపిఓ సందీప్ ,డిఎల్డిఓ మంజులవాణీ, ఎండిఓ రాము తదితరులు ఉన్నారు.

# అక్రమకేసులు కాదు అభివృద్ధిపై దృష్టి పెట్టండి

- నాడు బి ఆర్ యస్ హయాంలో అభివృద్ధి ప్రథమస్థానంలో ఉన్న ఖమ్మం కార్పొరేషన్
- నేటి ప్రభుత్వ హయాంలో 64వ స్థానంలో పడేసింది కాంగ్రెస్ పార్టీ
- పోరాడి తెలంగాణ సాధించుకున్న బిఆర్ఎస్
- కార్యకర్తలు కేసులకు భయపడరు
- బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు : పగడాల నాగరాజు



**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమకేసులు పెట్టడం కాదు అభివృద్ధికి ఆమడ దూరంలోకి పడిపోయి నగర ప్రజలు అవస్థలు పడుతున్నారని ఖమ్మం కార్పొరేషన్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, జిల్లా నాయకులు ఆర్జెసి కృష్ణ, మక్బూల్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవనంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో 48 వ డివిజన్ లోకి నీళ్ళు వస్తె జేసీబీ లతో కార్పొరేటర్ పనులు చేపిస్తే కాంగ్రెస్ నాయకులు వాళ్ళు చేసినట్లు ఫోటోలు దిగుతున్నారని విమర్శించారు. అంతేకాకుండా మేయర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సమావేశం ఏర్పాటుచేసి మా కార్పొరేటర్ మీద అబద్ధపు ప్రచారాలు చేయడం సిగ్గుచేటన్నారు. గత సంవత్సరం వచ్చిన వరదల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి సహాయ సహకారాలు అందించారని గుర్తుచేశారు. అభివృద్ధికి

ఒకటి కాదు 10 జేసీబీ లు పంపించి పని చేయండన్నారు. మీరు భయపడితే భయపడటానికి మేము మామూలు కార్యకర్తలం కాదు బీఆర్ఎస్ కార్యకర్తలం నిత్యం పోరాటాలు చేసే పార్టీ కార్యకర్తలం అన్నారు. నగర జనాభా డెంగ్యూతో ఆసుపత్రి పాలు అవుతుంటే అర్థమవుతుంది కాంగ్రెస్ చేసే అభివృద్ధి ఎలా ఉందో అని ఎద్దేవ చేశారు. బీఆర్ఎస్ పార్టీ సమయంలో ప్రథమ స్థానంలో ఉన్న ఖమ్మం కార్పొరేషన్ ను 64 వ స్థానంలో పడేసింది కాంగ్రెస్ పార్టీ అని దుయ్యబట్టారు. మాజీ మంత్రి హరీష్ రావు కాలుపైన దాడి జరిగితే ఇంతవరకు కేసు నమోదు చేయలేని స్థితిలో పోలీసు వ్యవస్థ ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇళ్లు 50 వేలు, లక్షకు అమ్ముకుంటున్నారని, ఇందిరమ్మ ఇళ్ల పేరుతో దొంగ పట్టాలు తయారు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా తోట రామారావు మాట్లాడుతూ... అభివృద్ధి చేస్తుంటే అక్రమ కేసులు పెట్టడం సరికాదు. బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. వర్షపు నీళ్లతో మహిళలు ఇబ్బంది పడుతున్నారని జేసీబీతో పని చేపిస్తుంటే కొంతమంది, వాళ్ళెవరో కూడా నాకు తెలియదు అల్లే సాయికిరణ్ అనే వ్యక్తి వచ్చి మాతో వాగ్వాదానికి దిగారన్నారు. వారిద్దరిని ఆపేందుకు నేను వెళ్తే నన్ను పట్టుకొని తోట రామారావు ఖబడ్దార్ అని, అదేవిదంగా నన్ను రౌడీ షీటర్ అంటున్నారు, దానికి ముందున్న గతం గురించి తెలుసుకోండన్నారు. భగత్ సింగ్ వారసులు అంటున్నారు, మీరు కాదయ్య మేము, మా కుటుంబం భగత్ సింగ్ వారసులం అని అన్నారు. మీరు మమ్మల్ని ఏదైనా చేస్తా అంటే ఆ లోపే పని ముగిస్తాం అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే సమయంలో, ముగ్గు పోసే సమయంలో కానీ స్థానిక కార్పొరేటర్ గా ప్రోటోకాల్ ప్రకారం ఎందుకు పిలవలేదని నిలదీశారు. అభివృద్ధి చేస్తున్న మా పైన అక్రమ కేసులు పెట్టడం కాదు, మమ్మల్ని ఇబ్బంది కి గురి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, కార్పొరేటర్లు పసుమర్తి రామ్మోహన్, మాటేటి నాగేశ్వరరావు, తోట వీరభద్రం, రుద్రగాని ఉపేందర్, పొన్నం వెంకటేశ్వర్లు, ఎర్ర అప్పారావు, పాలడుగు పాపారావు, వంగల వెంకట్, చేతి కృష్ణ, మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషా దివాస్ మాతృభాష దినోత్సవం

**నక్కపల్లి సి కె న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల అధికార భాష తెలుగు, మన భారతదేశంలో తెలుగు మాతృ భాషగా మాట్లాడే 8.7 కోట్లు 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రాంతీయ భాషలలో నాలుగో స్థానంలో ఉంది. ప్రపంచంలో ప్రజలు అత్యధికముగా మాట్లాడే భాషలలో తెలుగుకు 15వ స్థానంలో ఉండెను, అతి ప్రాచీన దేశభాషలో సంస్కృతం,కన్నడం, తమిళము తో బాటు తెలుగు భాషను 2008లో అక్టోబర్ 31న భారత ప్రభుత్వం ప్రాచీన భాషా హెూదా నిచ్చింది. ఆంధ్రప్రదేశ్ తర్వాత తెలుగు వాళ్ళు ఎక్కువగా యానం పుదుచ్చేరి తమిళనాడు కర్ణాటక మహారాష్ట్ర ఒడిశా సతీష్ గార్డ్ రాష్ట్రాల్లోనూ కనిపిస్తారు, తెలుగు మాతృభాష గలవారు ప్రపంచంలోనే ఏ దేశానికి వెళ్లిన కనిపిస్తారు అనడం అతిశక్తి కాదు. 2011 జనాభా లెక్కల ప్రకారం మన భారతదేశంలో అత్యధికంగా మాట్లాడే భాష( హిందీ, బెంగాలీ తరవాత) మూడో స్థానంలో ప్రపంచ వ్యాప్తంగా 15వ స్థానంలో తెలుగు నిలిచెను,

ప్రపంచ భాషా కుటుంబాల సంఖ్య 5000 నుంచి 7000మరియు ప్రపంచంలో లెక్కించిన భాషల సంఖ్య 2796 భారతదేశ భాషల సంఖ్య 1652 భారత రాజ్యాంగం గుర్తించిన భాషలు, మొదటి 14, 18 ప్రస్తుతం 22వ్యవహారకలో ఉన్నవి

తెలుగు ద్రావిడ భాషా వర్గంలో తెలుగుతోపాటు తమిళం కనడం మలయాళం గోండి మొదలగునవి 85 భాషలు ఉండగా అత్యధికముగా మాట్లాడే ద్రావిడ భాష తెలుగే తెలుగు భాష సంస్కృత భాష నుండి పుట్టిందని తెలుగు మాతృక సంస్కృతం బహుళయములో బలమైన అపోహ ఉండెను. కానీ సంస్కృతం హిందీ బెంగాలీ మొదలైన ఉత్తరా భారత దేశ భాషలో ఇండో ఆర్యన్ బాసావర్గానికి చెందినవి కాగా దక్షిణ భారతదేశ భాషలు ద్రావిడ భాషలని భాషా శాస్త్రవేత్తలు అభిప్రాయం

తెలుగుతోపాటు ప్రస్తుతం ఉనికిలో ఉన్న ద్రావిడువాసాలన్నీ ఒకే మూల ద్రావిడ మాతృక నుంచి క్రమంగా విడివిడిగా వేరువేరుగా స్థిరపడ్డాయని పరిశోధకులు అంచనా! తెలుగు అనే పదం ఎలా పుట్టెను అనే విషయంపై మనకు భిన్న వాదనలో వినిపిస్తాయి? ప్రసిద్ధశైవ క్షేత్రాలు కరీంనగర్ జిల్లాలోని కాలేశ్వరం కర్నూలు జిల్లాలోని శ్రీశైలం, పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం క్షేత్రాలలోఅన్నిటిని త్రిలింగ ప్రాంతమని పిలిచెను త్రిలింగ అను పదం తేల్లింగ తెలుగు అనే పదాలు క్రమంగా వచ్చాయని ఒక వాదన ఉన్నది. కనుక తెలుగువారు కృష్ణా గోదావరి నదుల మధ్యనున్న ప్రాంతంలో నివసించెను, తమిళం గోండి భాషల్లో తేలు, తేలి అంటే తెలుపు లేదా చక్కదనం అనే బహువచనం సూచకం చక్కని వారు తెల్లని వారు అని అర్థంలో తేలింగా తెలుగు అనే పదాలు ఉద్భవించనవి మరో వాదన తమిళనాడులో కేరళలో ఇప్పటికే తెలుగును తెలుగు అనే పిలవడం మనకు తెలుసును.

బాషా శాస్త్రవేత్తల ప్రకారంగా తెలుగు భాష కనీసం 2400 సంవత్సరాల పూర్వం మూల ద్రావిడ భాష నుంచి వేరుపడి ప్రత్యేక భాషగా స్థిరపడింది కనుక క్రీస్తుపూర్వం మొదట శతాబ్దంలో శాతవాహన రాజులు పాలనలో రచించిన గాధాసప్తశతి అన్న మహారాష్ట్ర ప్రాకృతి పద్య సంకలనంలో తెలుగు పదాలు మొదట కనిపించను. తెలుగు పదాలు లిఖిత రూపంలో దొరికిన ఆనవాళ్ళతో ఇది ప్రాచీనమైన తెలుగులోని స్పష్టమైన మొట్టమొదటి శిలాశాసనం క్రీస్తు ఏడో శతాబ్దానికి చెందిన తెలుగు భాషా చరిత్ర క్రీస్తు శకం 11 శతాబ్దం నుంచి గ్రంథస్థం చేయబడును.

తెలుగు లిపి ప్రాచీన బ్రాహ్మీ లిపి నుంచి ఉద్భవించింది. అశోకుని మౌర్య సామ్రాజ్యానికి సామంతరాజులుగా ఉన్న శాతవాహనులు బ్రాహ్మీ లిపిని దక్షిణ భారతదేశానికి తీసుకొచ్చారు. దక్షిణ భారత భాషలన్నీ మూలద్రావిడ భాష నుండి ఉద్భవించినా వాటి లిపులు మాత్రం బ్రాహ్మీ నుంచే పుట్టాయి. మౌర్యుల బ్రాహ్మీలిపిని పోలిన అక్షరాలు గుంటూరు జిల్లాలోని భట్టిప్రోలు బౌద్ధస్తూపంలోని శాసనాల్లో లభించాయి. ఈ భట్టిప్రోలు లిపి నుంచే దక్షిణ భారతదేశ లిపులన్నీ పరిణామం చెందాయి. చారిత్రకంగా ఆంధ్ర శాతవాహనులు, చాళుక్యులు, రాష్ట్రకూటులు తెలుగు, కన్నడ దేశాలను కలిపి పాలించడం వల్ల తెలుగు, కన్నడ భాషల లిపి ఉమ్మడిగా పరిణామం చెందింది. క్రీ.శ. ఐదో శతాబ్దం నాటికి ఈ భట్టిప్రోలు లిపి నుంచి పాత తెలుగు లిపి ఆవిర్భవించింది

**.తెలుగులోని మాండలికాలు**

మండలం అంటే ప్రాంతం. ఒక ప్రాంతంలో ఎక్కువమంది మాట్లాడే భాషని మాండలిక భాష అంటారు. మాండలిక భాషలన్నీ ప్రధానభాషలోని వివిధ వ్యవహారికాలు మాత్రమే, అన్ని మాండలికాలూ కలిపితేనే ప్రధాన భాష అవుతుంది. ప్రతి భాషకీ మాండలిక భేదాలున్నట్టుగానే, తెలుగుకీ ఉన్నాయి.

భౌగోళిక పరిస్థితులను బట్టీ, పాలకుల భాషను బట్టీ, కులమతాలను బట్టీ, వృత్తిని బట్టీ మాండలికాలు ఏర్పడతాయి. ఉదాహరణకి తెలంగాణ తెలుగుపై మొదట తమిళ, కన్నడ భాషల ప్రభావమూ, ఆ తరవాత ఉర్దూ ప్రభావమూ పడటం వల్ల ప్రత్యేకత సంతరించుకుంది. భౌగోళిక, చారిత్రక కారణాలరీత్యా రాయలసీమ తెలుగుపై తమిళ, కన్నడ భాషల ప్రభావం కోస్తాంధ్ర తెలుగుపై సంస్కృతం, ఇంగ్లీషు ప్రభావం ఎక్కువగా ఉండటం వల్ల అదో ప్రత్యేకతను సంతరించుకున్నది.

జిల్లాలను బట్టి కూడా వేరువేరు మాండలికాలు ఉన్నప్పటికీ తెలుగులో ప్రధానమైన మాండలిక భాషలు నాలుగున్నాయి.

1)రాయలసీమ భాష: చిత్తూరు, అనంతపురం, కర్నూలు, కడప, నెల్లూరు జిల్లాల భాష

2)తెలంగాణ భాష: తెలంగాణ పది జిల్లాల ప్రాంతపు భాష

3)తీరాంధ్ర/కోస్తాంధ్ర భాష: కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల భాష

4)కళింగాంధ్ర/ఉత్తరాంధ్ర భాష: విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల భాషలోతెలుగు భాష ప్రాముఖ్యత

తెలుగు, తెనుగు, ఆంధ్రము ఈ మూడు పదాల మూలాలూ, వాని మధ్య సంబంధాలు గురించి చరిత్రకారులలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. క్రీ. పూ. 700 ప్రాంతంలో వచ్చిన ఐతరేయ బ్రాహ్మణము ఎ(ఋగ్వేదములో భాగము)లో మొదటిసారిగా ఆంధ్ర అనే పదం జాతి పరంగా వాచబడింది. కనుక ఇదే మనకు తెలిసి నంతలో ప్రాచీన ప్రస్తావన. ఆ తరువాత బౌద్ధ శాసనాల లోనూ, అశోకుని శాసనాలలోనూ ఆంధ్రుల ప్రస్తావన ఉంది. క్రీ.పూ. 4వ శతాబ్దిలో మెగస్తనీసు అనే గ్రీకు రాయ ఆంధ్రులు గొప్ప సైనికబలం ఉన్నవారని వర్ణించాడు. ఆంధ్రులు మాట్లాడే భాషకు ఆంధ్రము, తెలుగు, తెనుగు అనే పేర్లున్నాయి. ఆంధ్ర, తెలుగు అనేవి రెండు వేర్వేరు జాతులనీ అవి క్రమంగా మిళితమైనాయన్న కొంతమంది అభిప్రాయానికి జన్య శాస్త్రపరంగా కానీ భాషాశాస్త్ర పరంగా కానీ గట్టి ఆధారాలు దొరకలేదు.

వైదిక వ్మాయం ప్రకారం ఆంధ్రులు సాహసోపేతమైన సంచారజాతి. భాషా శాస్త్ర పరంగా తెలుగు గోదావరి, కృష్ణా నదుల మధ్య నివసి స్తున్న స్థిరనివాసుల భాష తెలుగు భాష మాట్లాడే ప్రాం తాన్ని ఆంధ్ర రాజులు ముందుగా పరిపాలించడంవల్ల ఆంధ్ర, తెలుగు అన్న పదాలు సమానార్థకాలుగా మారి పోయాయని కొంత మంది ఊహాగానం. 10వ శతాబ్దవు పారశీక చరిత్ర కారుడు అటరుని తెలుగుభాషను 'ఆంధ్ర' యని వర్ణించెను. క్రీ.శ. 1000కు ముందు శాసనాలలోగాని, వ్మాయంలో గాని తెలుగు అనే శబ్దం మనకు కానరాదు. 11వ శతాబ్దము ఆరంభమునుండి తెలుంగు భూపాలుడు, తెల్లర మారి, తెలింగకులకాల, 'తెలుంగ నాడొళగణ మాధవి కెటియ' వంటి పదాలు శాసనాల్లో వాడబడ్డాయి. 11వ శతాబ్దములో నన్నయ భట్టారకుని కాలమునాటికి తెలుగు రూపాంతరముగా తెనుగు అనే పదము వచ్చింది.

**తెలుగు అక్ష రాలు**

ఈ మాత్రల అకారాలు తమ తమ హల్లుల ఆకారా లకు తెలుగులో 16 అచ్చులు, 37 హల్లులు,3 ఉభయ అక్షరములు అవి:

అ ఆ ఇ ఈ ఉ ఊ
ఋ ౠ ఎ ఏ ఐ
ఒ ఓ ఔ అం అ:
క ఖ గ ఘ
చ ఛ జ ఝ ఇ-
త థ ద ధ న
ప ఫ బ భ మ
య ర ల వ శ
ష స హ ళ క్ష ఱ

**ఉభయాక్షరమలు**

ఁ ం ః

తెలుగు సాహిత్యాన్ని ఆరు యుగాలుగా వర్గీకరించ వచ్చును. క్రీ. శ. 1020 వరకు నన్నయకు ముందు కాలం, పురాణ యుగము, మధ్య యుగము (శ్రీనాథుని యుగము), ప్రబంధ యుగము, దాక్షిణాత్య యుగము, 1820 తరువాత ఆధునిక యుగము

నన్నయకు పూర్వమునుండి గ్రాంథిక భాష మరియు వ్యావహారిక భాష స్వతంత్రముగా పరిణామము చెందుతూ వచ్చాయి. కానీ 20 వ శతాబ్దము తొలి నాళ్లలో వీటి మధ్య ఉన్న వ్యత్యాసాలు తీవ్ర వాదోపవాదాలకు దారితీసాయి 13. గ్రాంథికము ప్రమాణ భాష అని, స్థిరమైన భాష అని, దాన్నిమార్చగూడదని గ్రాంథిక భాషా వర్గము, ప్రజల భాషనే గ్రంథ రచనలో ఉపయోగించాలని వ్యావహారిక భాషా వర్గము వాదించడముతో తెలుగు పండితలోకము రెండుగా చీలినది.త్రిలింగ్ అని వ్యవహరించారు. 15వ శతాబ్దము పూర్వభాగంలో విన్నకోట పెద్దన్న తన కావ్యాలంకార చూడామణిలో శ్రీశైలం, కాళేశ్వరం, ద్రాక్షారామం అనే మూడు శివ లింగక్షేత్రాల మధ్య భాగము త్రిలింగదేశమునీ, త్రిలింగ పదము తెలుగుగా పరిణామము పొందినదనీ చెప్పాడు. ఇది గంభీరత కొరకు సంస్కృతీకరింపబడిన పదమేననీ, తెలుగు అనేదే ప్రాచీన రూపమనీ చరిత్ర కారుల అభిప్రాయము, చాలానుంది భాషావేత్తలు, చరిత్ర కాదులు ఈవాదనలు పరిశీలించి దీనిలో నిజంలేదని అభిప్రాయపడ్డారు. అందుకు నన్నయ మహా భారతంలో త్రిలింగ శబ్దం ప్రయోగం కాకపోవడం కూడా కారణ మన్నారు. 11,12వ శతాబ్దిలో పాల్కురికి సోమ నాథుడు నవలక్ష తెలుంగు అనగా తొమ్మిది లక్షల గ్రామ విస్తీర్ణము గలిగిన తెలుగు దేశము అని వర్ణించాడు. మొత్తానికి ఇలా తెలుగు, తెనుగు, ఆంధ్ర అనే పదాలు భాషకూ, జాతికి పర్యాయ పదాలుగా రూపు దిద్దు కొన్నాయి.

మొట్టమొదటి నవలగా పరిగణించబడుతున్న కందుకూరి. వీరేశలింగం రచన రాజశేఖరచరితముతో తెలుగు సాహి త్యవు పునరుద్ధరణ సంపూర్ణమయ్యింది. గ్రాంథిక భాష వాడకాన్ని తీవ్రంగా నిరసిస్తూ గిడుగు రామ్మూర్తి ప్రకటిం చిన ఆంధ్ర పండిత భిషక్కులు భాషాభేషం ప్రభావంతో గురజాడ అప్పారావు (ముత్యాల సరాలు) కట్ట మంచి రామలింగారెడ్డి (ఆంధ్ర విశ్వవిద్యాలయవు వ్యవస్థాప కుడు) (ముసలమ్మ మరణం), రాయసలు సుబ్బారావు (తృణకంకణం) మొదలైన తెలుగుసాహిత్యవు నవయుగ వైతాళికులు వ్యావహారిక భాషను వాడడం వ్యావహారిక భాషావాలానికి దారితీసింది.